గురువారం
15-2-2024
సంపుటి : 20 సంచిక : 156
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

అధికారం ఇక కలే..

కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి14(నినాదం న్యూస్): గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఎల్బీ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నిరుద్యోగులను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి బయట పడేయాలనే తమ ప్రయత్నమని చెప్పారు. తమ కుటుంబం 4 కోట్ల తెలంగాణ ప్రజలు అని.. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకున్నామని తెలిపారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నియామక పత్రాలు అందిస్తున్నామని చెప్పారు. 13,444 మంది ఉద్యోగులకు ఈరోజు నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన చిక్కుముడులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

చచ్చిన పామును ఎవరైనా చంపుతారా..?

"ఈ వేదికగా చెబుతున్నా.. మీ రేవంతన్నగా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటా.. ఈ ప్రభుత్వం మీది.. ఇది పేదల ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం. నేను మాట ఇచ్చినట్టుగానే 15 రోజుల్లో కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందిస్తా. కేసీఆర్ తన బంధువులకు, కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగలేకపోయారు. కానీ కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల గురించి ఆలోచించలేదు. తెలంగాణ సమాజం నిన్ను బహిష్కరించిందని ఇప్పటికైనా మీకు అర్థం కాలేదా కేసీఆర్.. ప్రజలు బండకేసి కొట్టారని ఇప్పటికైనా తెలుసుకోండి.. నిన్న నల్లగొండ వెళ్లి కేసీఆర్ బీరాలు పలుకుతుండు...పాలిచ్చే బర్రెను కాదని ప్రజలు దున్నపోతును తెచ్చుకున్నారని అంటుండు.. ప్రజలు కంచెర గాడిదను ఇంటికి పంపి రేసుగుర్రాన్ని తెచ్చుకున్నారు.. ఏ రేసుకు వెళ్లినా గుర్రాలదే గెలుపు... కంచెర గాడిదలకు అధికారం ఇక కలగానే మిగులుతుంది. నన్ను చంపుతారా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటుండు... చచ్చిన పామును ఎవరైనా చంపుతారా. కేసీఆర్ నీ పని అయిపోయింది.. ఖేల్ ఖతం దుఖాన్ బంద్.. ఏ తప్పు లేకుండా.. ఎవరికి నష్టం జరగకుండా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం.. పదేళ్లు నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతారని వయస్సును 44 నుంచి 46 ఏళ్లకు పెంచాం. మీ ఆశీర్వాదం ఉంటే పదేళ్లు కాదు 20ఏళ్లు ప్రజా ప్రభుత్వం ఉంటుంది.. కేసీఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా.. పదేళ్లు వెంట్రుక

2

చేతకాకుంటే రాజీనామా చేయ్

సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా : హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్):తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళ్లు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు.

తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 94 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే.. మా హయాంలో మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండినయ్.. మ్యాజిక్ చేస్తేనో, మంత్రమేస్తనో పండుతాయా..? మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట ఎందుకు పండింది. మా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది కనుక దాని మీద బురద జల్లాలి. ఏదో ఒక రకంగా మాకు చెడ్డ పేరు తెచ్చి, ప్రజల్లో అనుమానాలు కలిగించే విధంగా దుష్ప్రచారానికి వాళ్లు పాల్పడుతున్నారు. కానీ నిజం నిలకడ మీద తెలుస్తది. మేం రిజర్వాయర్లు నింపి పెట్టినం కనుక యాసంగికి నీళ్లు పోతున్నాయి ఇబ్బంది లేదు. వచ్చే యాసంగికి నీళ్లు రాలేదు అనుకో. కేసీఆర్ ఉన్నంగ నీళ్లు వచ్చినయ్.. ఇప్పుడు ఎందుకు వస్తలేవు అని ప్రజలు ఆలోచించరా..? అని హరీశ్‌రావు అడిగారు.

ఐయామ్ రెడీ టు టేక్ ఇట్..

ఇప్పటికీ నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. అదే విషయాన్ని ఇంజినీర్లు కూడా చెబుతున్నారు. వాళ్లకు చేతకాకపోతే మాకు ప్రభుత్వాన్ని అప్పజెప్పమనండి. మేం చేసి చూపిస్తాం. రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమను. నేను ఎక్కి చేపిస్తా. రేవంత్‌ను దిగమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తా. నాకు మద్దతు ఇస్తా అంటే ఐయామ్ రెడీ టు టేక్ ఇట్. ఆయనకు చేతకాదు.. హరీశ్‌రావు నీవు చేయ్ అంటే చేసి చూపిస్తా. రైతులకు నష్టం కలగకుండా పునరుద్ధరణ చర్యలు చేపట్టమని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

రేవంత్ అలా మాట్లాడొచ్చా..?

ఎవరు ఎన్నేండ్లు ముఖ్యమంత్రి ఉండాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి అని చెబుతున్నాం. మీరు బాగా చేస్తే ఆదరిస్తారు.. లేదంటే బండకేసి కొడుతారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి కేసీఆర్‌ను కాల్చేయాలి, ఉరితీయాలని మాట్లాడిండు. ఆయన అలా మాట్లాడొచ్చా..? అని హరీశ్‌రావు అడిగారు.

మేడిగడ్డ విచారణ..

మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్): మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో విచారణ జరిపిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కేసీఆర్ అన్ని విషయాల్లో అనుభవజ్ఞుడని.. ఆయన లాగా తాము కాదని.. అందుకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సలహా అడుగుతున్నామని తెలిపారు. మేడిగడ్డ సంఘటనపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల అంచనాలను అడ్డగోలుగా పెంచారని ధ్వజమెత్తారు. షార్ట్ టైం...హై ఇంట్రస్ట్‌తో అప్పులు తెచ్చారని మండిపడ్డారు. గతంలో పోలీస్ స్టేషన్‌లో నమోదైన FIR మీద విచారణ చేయిస్తామన్నారు. మేడిగడ్డకు కేసీఆర్ వస్తా అంటే స్వాగతిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మాతృభాషను రక్షించుకోవాలి

తల్లిదండ్రులు పిల్లలకు మాతృభాషను నేర్పించాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): ప్రతి ఒక్కరు తమ మాతృభాషను రక్షించుకోవాలని ఇంగ్లీష్ ఫై మోజు ఉండాలి కానీ తమ మాతృభాషను చంపుకోకూడదని అందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషను విధిగా నేర్పించి మాతృభాషను రక్షించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వసంత పంచమి(శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్పేట లోని మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటాడుతూ ప్రతి ఒక్కరి తమ మాతృభాషను రక్షించుకోవాలని ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకు మాతృభాషను నేర్పించాలని ఇతర భాషలపై మోజు పెంచుకోవాలి తప్ప తమ మాతృభాషను చంపుకోకూడదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా కేంద్రప్రభుత్వం మన దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఇంకా నెలకొని ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక సంస్థలు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా దేశంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని అందులో ప్రాంతీయ భాషలకు కూడా ప్రాధాన్యాన్ని కల్పించడం జరిగిందని ఎవరైనా తమకు నచ్చిన మాతృ భాషలో చదువుకోవచ్చు పరీక్షలను రాయవచ్చని తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి జన్మదినం సందర్భం 108 కలశాల జలాలతో అభిషేకం చేశారు. పద్మశాలి సంఘం తరఫున అందజేసిన చేనేత పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

186 మంది విదేశీయులపైనా బహిష్కరణ వేటు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు.

2

టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

ఒక్కరోజే బస్సుల్లో 65లక్షల మంది ప్రయాణం

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒక్క సోమవారం రోజే బస్సుల్లో 65 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంతో సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ హిస్టరీలోనే అత్యధికంగా 106.02 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైంది. రెండు నెలల క్రితం రేవంత్ సర్కార్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభించింది. ఈ పథకం ఇప్పటికే గ్రాండ్ సక్సెస్ అయింది. ఎక్కువగా హైదరాబాద్‌తో పాటు వేములవాడ, కాళేశ్వరం సహా వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే రూట్లలో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. మొత్తంగా ఈ అద్భుత అవకాశాన్ని మహిళలు చక్కగా వినియోగించుకుంటున్నారు.

2

వీసీలకు రికార్డు స్థాయిలో దరఖాస్తులు

తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ

పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి.

2

సివిల్స్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(నినాదం న్యూస్):సివిల్స్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్ వచ్చేసింది. 1,056 ఉద్యోగాల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2024 పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్ లో ఫిబ్రవరి 14న మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియను కూడా ప్రారంభించింది. బుధవారం నుంచి మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రిలిమినరీ పరీక్ష మే 26న, మెయిన్స్ అక్టోబర్ 19న నిర్వహించనున్నారు. దీంతో పాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టులకు విడిగా నోటిఫికేషన్ ఇచ్చింది.టిఫికేషన్‌తో పాటు దరఖాస్తు ఫారమ్‌ను కూడా విడుదల చేసింది. దరఖాస్తు చేయడానికి ముందు వన్ టైమ్ రిజిస్ట్రేషన్చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి పొరపాటు జరగకూడదు. దరఖాస్తు చేసుకునే ముందు నోటిఫికేషన్‌ను జాగ్రత్తగా చదవడం అవసరమై ఉంటుంది. పరీక్షకు మూడు వారాల ముందు అడ్మిట్ కార్డ్‌ను విడుదల చేస్తారు.

కేసిఆర్‌ను దూషిండడమే పనిగాపెట్టుకున్నారు..

- రేవంత్ రెడ్డి హుందాతనం మరిచారు
- ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు
- ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారు
- మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు
- తెలంగాణ భవన్‌లో మీడియాతో ఎమ్మెల్యే కడియం

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసిఆర్ ను విమర్శించడానికి, దూషిండడమే పనిగా పెట్టుకున్నాడన్నారు కడియం శ్రీహరి. రేవంత్ రెడ్డి హుందాతనం మరిచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం అయ్యారు%కా% ఆయన భాష మారుతుంది అని ఆశించామని కడియం శ్రీహరి అన్నారు. కానీ కేసీఆర్ ను అసభ్య పదజాలం తో మాట్లాడుతున్నాడు రేవంత్ రెడ్డి అని ఆయన ధ్వజమెత్తారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, మాకు మైక్ ఇవ్వాలని అడిగాం కానీ ఇవ్వకుండా మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మమల్ని తిట్టించడానికే సభ నడిపిస్తున్నట్టు ఉన్నారని, దీనిపై అసెంబ్లీ మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు కడియం శ్రీహరి. మీడియా పాయింట్ లో మాట్లాడు దాం అంటే పోలీసులను పెట్టీ అడ్డగించారని, కంచెలు తెలంగాణ లో లేవు అంటూ గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ అసెంబ్లీ ఇనుప కంచెలు వేసి అడ్డుకున్నారన్నారి కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్ ముందు కంచెలు బద్దలు కొట్టామని గొప్పలు చెప్పుకుంది కానీ.. అసెంబ్లీ లో ఎందుకు కంచెలు పెట్టారు..? అని ఆయన అన్నారు. అంతకు ముందు అసెంబ్లీలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గోరంతను కొండంత చేయొద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హితవు పలికారు. ఓట్ ఆన్ బడ్జ్‌ట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా అనేక రిజర్వాయర్లు వచ్చాయి. దానికి అనుబంధంగా ఎన్నో ప్రాజెక్ట్‌లు నిర్మించుకున్నాం. నీటి నిల్వ నిల్వ సామర్థ్యం పెరిగిందని పేర్కొన్నారు.

రాజ్యసభకు రేణుక చౌదరి

తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. దీంతో పెద్దల సభలోకి యువకుడు అనిల్ కుమార్ యాదవ్ అడుగుబెట్టనున్నారు. అయితే.. వివిధ రాష్ట్రాలలో ఫిబ్రవరి 27న జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను అధికారికంగా విడుదల చేసింది . సోనియా గాంధీ, డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, అభిషేక్ మను సింఘ్వి, చంద్రకాంత్ హండోర్, అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, బిసి చంద్రశేఖర్, అశోక్ సింగ్, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ వంటి కీలక వ్యక్తులతో సహా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నామినేషన్లను ధృవీకరించింది.

2

బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు

బీఆర్ఎస్‌తో కలిసి పని చేయమనికాంగ్రెస్ చెప్పగలరా?

అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అయితే.. అసెంబ్లీ లో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు. చేయదు కూడా అని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి, భవిష్యత్ లోనూ పని చేస్తాయి. కలిసి పని చేయమని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని, గతంలో పీసీసీ అధ్యక్షులుగా సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారన్నారు. సీఎం తో పాటు, మేడిగడ్డ పర్యటన పిక్నిక్ వెళ్ళి లంచ్ చేసి వచ్చారని, కాళేశ్వరం పర్యటన గతంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెళ్లి పర్యటించారన్నారు మహేశ్వర్ రెడ్డి. కేంద్ర డ్యాం

2

వీసీలకు రికార్డు స్థాయిలో
దరఖాస్తులు

తెలంగాణ యూనివర్సిటీల వీసీలకు దరఖాస్తుల వెల్లువ

పది విశ్వవిద్యాలయాలకు 1,382 దరఖాస్తులు

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది.జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామీనిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

టీఎస్ఆర్టీసీ సరికొత్త చరిత్ర

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఒకటి. ఈ హామీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఎండీతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టిన రోజు అయిన డిసెంబర్ 9 నుంచి అమలులోకి తీసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం అమలుతో.. 60 శాతం మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం టీఎస్ఆర్టీసీ వద్ద అద్దె వాటితో కలిపి మొత్తం 9,100 బస్సులున్నాయి. ఉచిత ప్రయాణం వల్ల రోజువారీ అదనపు ప్రయాణికుల సంఖ్య 12 లక్షల నుంచి 15 లక్షలకు చేరింది. మహాలక్ష్మి పథకం మొదలైన తర్వాత ఆర్టీసీకి అదనంగా 150 బస్సులు సమకూరాయి. ఇంకా 4 వేల అదనపు బస్సులు కావాల్సి ఉంది. దీంతో కొత్త బస్సులు కావాలని ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. 2,000 మంది డ్రైవర్లను ఉన్నపళంగా రిక్రూట్ చేసుకోవాలని ప్రతిపాదించారు. దాంతో ప్రభుత్వం దశల వారీగా కొత్త బస్సుల్ని ప్రవేశపెడుతోంది. వీలైనంత త్వరగా ఎక్కువ బస్సుల్ని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

బీజేపీ ఎప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదు

సేఫ్టీ అథారిటీ పరిశీలించి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం కోరితే..48 గంటల్లో కాళేశ్వరం పై సీబీఐ ఎంక్వైరీ కి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు మహేశ్వర్ రెడ్డి.అంతేకాకుండా.. దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ%శా%? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలన్నారు మహేశ్వర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.. అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలని, గత ప్రభుత్వం చేసిన కాళేశ్వరం తప్పులపై సీబీఐ ఎంక్వైరీ కోరడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటీ? అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు యూ టర్న్ తీసుకుందో చెప్పాలని, సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు.అలా కాకుండా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు మహేశ్వర్ రెడ్డి.ప్రజలమభ్యపెట్టే మోసపూరిత బడ్జెట్ అని, 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారన్నారు.

తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీ..

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్) తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది.

తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థాన చలనం కల్పిస్తున్నది.

43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

186 మంది విదేశీయులపైనా బహిష్కరణ వేటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి14(నినాదం న్యూస్): మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ము యిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు. "బాయ్‌కాట్ మాల్దీవులు" హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. ఈ వివాదంతో మాల్దీవ్స్ పర్యాటక ఇండస్ట్రీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది.ఇదిలా ఉంటే, మరోసారి మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరిని కనబరిచింది. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే పేరుతో 43 మంది భారతీయులతో సహా 12 వేర్వేరు దేశాలకు చెందిన 186 మంది విదేశీయులను బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు. అయితే, వారి బహిష్కరణ తేదీ ఇంకా తెలియరాలేదు. బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న విదేశీయులు అక్రమంగా దేశంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను మూసేసే ప్రయత్నాలను చేపట్టామని మాల్దీవుల హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నమోదిత యజమానికి బదులుగా విదేశీయులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. 186 మంది విదేశీయులను బహిష్కరించినట్లు మాల్దీవుల ఇమ్మిగ్రేషన్ కంట్రోలర్ షమాన్ వహీద్ తెలిపారు. అయితే, చైనా నుంచి ఒక్క వ్యక్తి కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే, ముయిజ్జూ మాల్దీవుల్లో ఉన్న భారత సైనికులు వెళ్లాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధారణంగా మాల్దీవులకు ఎన్నికైన ఏ అధ్యక్షుడైనే ముందుగా భారత్‌ని సందర్శిస్తుంటారు. అయితే, ఈ సారి ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లారు.

పనిచేయకుండానే ప్రాణహిత అంచనా
ఎందుకు పెరిగింది: కాంగ్రెస్‌పై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి14(నినాదం న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ పెరిగిందని, దానికేదో మేం కారణమన్నట్లు కాంగ్రెస్ బురదజల్లడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ విషయంపై వివరణ ఇద్దామంటే మాకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదు.. గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. సభలో అవకాశం ఇవ్వకపోతే మీడియా పాయింట్‌కు వెళ్దామంటే అడ్డుకున్నారు. మీడియా సమావేశం ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. 2007లో ప్రాణహిత చేవెళ్లకు జీవో ఇచ్చారు. 17 వేల కోట్లతో ఈ ప్రాజెక్టు పనులు చేస్తామని జీవోలో పేర్కొన్నారు. 2008లో దాన్ని రూ. 38 వేల 500 కోట్లకు తెచ్చారు. ఏ పనులు చేయకుండానే అంచనాలు ఎందుకు పెరిగాయి. మళ్ల ఒక్క సంవత్సరం లోగా సీడబ్ల్యూసీకి రూ. 40 వేల కోట్లతో డీపీఆర్ పంపించింది ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇది నిజం కాదా..? ఈ రోజుకు ఆ రోజుకు ఎంత మార్పు వచ్చింది. నాడు 14 టీఎంసీల రిజర్వాయర్లు ఉంటే.. ఇవాళ 141 టీఎంసీల రిజర్వాయర్ల సామర్థ్యంతో కాళేశ్వరం కట్టాం. మరి ఈ రిజర్వాయర్లు కట్టాలంటే రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. భూసేకరణ చేయాలి. మూడు బ్యారేజీలు, పంపు హౌస్‌లు కట్టాల్సి ఉంటుంది. మరి ప్రాజెక్టు కాస్ట్ పెరగదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

కల్వకుర్తి 90 శాతం పూర్తి చేస్తే.. 13 వేల ఎకరాలకే నీళ్లు ఎందుకిచ్చారు..? కల్వకుర్తి ఎత్తిపోతల విషయంలో చంద్రబాబు, రాజేశేఖర్ రెడ్డి కాలయాపన చేశారు. బాబు శిలాఫలకాలు వేస్తే రాజశేఖర్ రెడ్డి మొక్కలు పెంచారు.. రాజశేఖర్ రెడ్డి శిలాఫలకాలు వేస్తే బాబు మొక్కలు పెంచారు. కానీ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. 2014లోనే 90 శాతం పూర్తి చేశామని చెప్పారు. మరి 13 వేల ఎకరాలకు ఆయకట్టు ఇచ్చారు. కల్వకుర్తి కింద 3 లక్షల 30 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉండే. మరి ఎందుకు ఇవ్వలేదు. మేం వచ్చిన తర్వాత దృష్టి పెట్టి 3 లక్షల 7 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కెనాల్స్ బాగు చేసి నీళ్లు అందించాం. కాళేశ్వరంలో కూడా 90 శాతం మేజర్ పనులు అయిపోయాయి. కేవలం మైనర్స్, సబ్ మైనర్స్ తవ్వాలి. మేం కల్వకుర్తిలో చేయలేదా..? మీరు కాళేశ్వరంలో చేయలేరా..? అని ప్రశ్నించారు.

నెట్టెంపాడు కింద మీరు 90 శాతం పూర్తయిందని చెప్పి 2,300 ఎకరాలకు సాగునీళ్లు ఇస్తే.. మేం పెండింగ్ పనులు పూర్తి చేసి లక్షా 40 వేల ఎకరాలకు నీళ్లందించాం. బీమా కింద 12 వేల ఎకరాలకు మీరు నీళ్లు ఇస్తే.. మేం కాల్వలు పూర్తి చేసి లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. కాళేశ్వరం విషయంలో మీరు చేయాల్సింది కాల్వలు తవ్వి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వండి. మేడిగడ్డపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తానే ఓపెన్‌గా డిమాండ్ చేశాను. నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుని పునరుద్ధరణ చర్యలు చేపట్టండి. ఆలస్యం చేస్తే ప్రజలకు సాగు, తాగునీటికి కష్టాలు వస్తాయని హరీశ్‌రావు తెలిపారు.

వారిని తొలగించకుంటే.. ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటాం:

ఆదివాసీ విద్యార్థి సంఘం

ములుగు, ఫిబ్రవరి14(నినాదం న్యూస్) : మేడారంట్రస్ట్ బోర్డులో ఆదివాసేతరులను తొల గించాలని, లేకుంటే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బగట్ల సుమన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మేడారం మహా జాతర ట్రస్ట్ బోర్డును ఆదివాసీలతో ఏర్పాటు చేయాలని అనేక సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా లంబాడీలు, గిరిజ నేతరులను నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.11వ తేదీన ప్రమాణ స్వీకారం జరుగుతుందని ప్రకటించినప్పటికీ దానిని రద్దు చేసి సేవాలాల్ జయంతి రోజున నిర్వహించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివాసీ సంస్కృతీసంప్రదాయాలను జాతర ట్రస్ట్ బోర్డు నియమాకంలో విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల మనోభావాలను దెబ్బతీ స్తున్నారన్నారు.గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాక తప్పదని, 15వ తేదీన నియమించే

ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేయాలని కోరారు. మంత్రి సీతక్క కూడా ఎన్నికల ముందు కమిటీలో పూర్తిగా ఆదివాసీలతో ట్రస్ట్ బోర్డును నియమిస్తామని చెప్పారని, మాట తప్పకుండా హామీ నెరవేర్చాలని సుమన్ కోరారు.

డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు
ప్రత్యేక విభాగం : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి14(నినాదం న్యూస్) రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక విభాగం పనిచేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నా రు. ఎల్బీ స్టేడియంలో కానిస్టేబుళ్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది ఉద్యమించారన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేస్తుం దని చెప్పారు. కానిస్టేబుల్స్ మాత్రమే కాదు మిగతా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. మాదక ద్రవ్యాలకు యువత దూరం గా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

తెలంగాణలో
కొనసాగుతున్న బదిలీల పర్వం

మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం న్యూస్) తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదితీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురుపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన న్త్రర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లును తెలంగాణ ఆబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

రాజ్యసభకు
రేణుక చౌదరి

రాజస్థాన్ నుండి సోనియా గాంధీ, బీహార్ నుండి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హందోరే నామినేట్ అయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రముఖ రాజకీయ నాయకురాలు, ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు పదే పదే ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ నామినేషన్లు వచ్చాయి. 2018లో బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అఖిలేష్ ప్రసాద్ సింగ్, ప్రస్తుతం డిసెంబర్ 5, 2022 నుంచి బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.మహారాష్ట్ర ప్రభుత్వంలో సామాజిక న్యాయ శాఖ మాజీ మంత్రి చంద్రకాంత్ హందోరే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు.అదనంగా, కాంగ్రెస్ కర్ణాటక నుండి అజయ్ మాకెన్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్‌లను నామినేట్ చేసింది. మధ్యప్రదేశ్ నుండి అశోక్ సింగ్, తెలంగాణ నుండి రేణుకా చౌదరి, %వీ% అనిల్ కుమార్ యాదవ్ పేర్లు ఖరారయ్యాయి.. నామినేషన్ పత్రాల దాఖలుకు చివరి రోజు ఫిబ్రవరి 15, ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 27న వెల్లడికానున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్‌కు గడువు విధించింది ఎన్నికల సంఘం.. ప్రస్తుత రాజ్యసభ ఎంపీల పదవీకాలం ఏప్రిల్‌తో ముగియనుంది.

అధికారం ఇక కలే..

కూడా పీకలేవ్.. గత పదేళ్లలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టి మనకు రావాల్సిన నీటిని రాకుండా చేశారు. కేసీఆర్ సంతకం తెలంగాణ రైతులకు గుదిబండగా మారింది. ఒక్క సంతకంతో కేసీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారు. అది మేడిగడ్డ కాదు.. మేడిపండు.. పొట్ట విప్పితే పురుగులు బయటపడతాయనే నల్లగొండలో సభ పెట్టారు. తెలంగాణను కబలించడానికి గంజాయి, డ్రగ్స్ ముఠాలు తిరుగుతున్నాయి.. గంజాయి ముఠాను కూకటివేళ్లతో పెకిలించాల్సిన బాధ్యత మీపై ఉంది. తెలంగాణ యువతను నిర్వీర్యం చేసే గంజాయి, డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో ఉండకూడదు" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

భారతీయ కుటుంబం
అనుమానాస్పద మృతి

శాన్‌మాంటియో: అమెరికాలో ఓ భారతీయ జంట, వారి కవల పిల్లలు అనుమానాస్పదరీతిలో మృతి చెందారు. శాన్‌మాంటియోలో మంగళవారం ఈ విషాదం చోటుచేసుకుంది. మృతి చెందిన దంపతులను ఆనంద్ సుజిత్ హెన్రీ(42), అలైస్ బెంజైగర్ ఉరఫ్ ప్రియాంక(40), వారి కవల పిల్లలు నోవా, నాథన్(4)గా గుర్తించారు. ఆనంద్ కుటుంబానిది కేరళలోని కొల్లం కాగా కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు.విగతజీవులైన ఆనంద్ ఇద్దరు కొడుకులను వారి బెడ్‌రూంలో, ఆనంద్, ఆయన భార్య మృతదేహాలను బాత్రూంలో గుర్తించారు. భార్యాభర్తల శరీరాలపై తుపాకీ తూటాల గాయాలు ఉన్నాయి. 9 ఎంఎం పిస్టల్ సాయంతో వారు ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మరణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్యాప్తు అనంతరమే హత్యా? ఆత్మహత్యా? అనేది తేలుతుందని పోలీసులు వెల్లడించారు. 911 కాల్ స్వీకరించిన పోలీసులకు అనంతర తనిఖీలతో ఈ దుర్ఘటన వెలుగులోకి వచ్చింది. ఆనంద్ ఇటీవలే తన ఐటీ కొలువుకు గుడ్ బై చెప్పినట్టు తెలుస్తోంది. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగినట్టు పోలీసులకు గతంలో అందిన ఫోన్ కాల్స్ వెల్లడిస్తున్నాయి.

రణరంగమైన రైతుల 'ఢిల్లీచలో'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి14(నినాదం న్యూస్) తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి.

పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హరియాణాలోని

నా కుటుంబ సభ్యుల సహకారంతోనే గెలిచా

-హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన నన్ను నా కుటుంబ సభ్యులైన భార్య బిడ్డ ప్రచారం చేశారని, వారితోపాటు హుజరాబాద్ నియోజకవర్గ ప్రజల సహకారంతోనే గెలిచానని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో తనపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని అన్నారు. నా భార్య బిడ్డలు నాకోసం నా గెలుపు కోసం ప్రచారం చేయడంలో తప్పేముందో మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పాలన్నారు. పొన్నం ప్రభాకర్ 2018లో కరీంనగర్ అసెంబ్లీ తరఫున పోటీ చేసినప్పుడు తన భర్త ఓడిపోవాలని పొన్నం సతీమణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది అబద్ధమా చెప్పాలన్నారు. ఒకరిని అనే ముందు తనెంటో తాను తెలుసుకోవాలని అన్నారు. ఒక వేలుచూపిస్తే వేళ్ళు తిరిగి చూపిస్తాయని మర్చిపోవద్దన్నారు. పొన్నం లా నక్కజిత్తులతో గెలవలేదని, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో సింహంలా గెలిచాను అని అన్నారు. హుజురాబాద్ లో ఓటమి ఎరగని ఈటెల రాజేందర్ ను ఓడించి తెలంగాణ ప్రజలతో పాటు దేశ ప్రజలు హుజురాబాద్ వైపు చూసేలా చేశానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రవీణ్ రెడ్డి తన గెలుపు కోసం అన్ని విధాల ప్రయత్నాలు చేసుకున్న తరువాత ప్రవీణ్ రెడ్డికి కేటాయించే సీటును పొంది పొన్నం నక్కలా వెళ్లి గెలిచాడనిఎదవ చేశారు. దమ్ము ,ధైర్యమున్న నాయకునివైతే కరీంనగర్ లో పోటీ ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. సొంత నియోజకవర్గంలో గెలవలేదనే భయంతోనే పక్క నియోజకవర్గానికి వెళ్లాడన్నారు. 2018లో కరీంనగర్ నుంచి పోటీ చేసినప్పుడు కేవలం 38 వేల ఓట్లు మాత్రమే పొన్నం ప్రభాకర్ కి వచ్చాయన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పాల్గొన్నప్పటికీ సొంత నియోజకవర్గంలో కేవలం 19 ఓట్లు మాత్రమే పొన్నంకు వచ్చాయని, అదే హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్లో ఉన్నప్పుడు పార్లమెంట్ సమయంలో 50వేల పైచిలుకు ఓట్లు వేయించాను అని అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తరఫున హుజురాబాద్ లో నేను పోటీ చేస్తే 62,000 ఓట్లు వచ్చాయని అన్నారు. తిరిగి బిఆర్ఎస్ లో చేరిన తర్వాత కెసిఆర్ ఆశీర్వాదంతో హుజురాబాద్ ప్రజల ఆశీస్సులతో గెలిచిన చరిత్ర నాది అని అన్నారు. మంత్రి పొన్నం ఇతరులపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, మెమోలు పోయినవి

నేను అనగా తిరునగరి మానసవెంకట నాగజ్యోతి. తండ్రి వెంకటేశ్వర్లు నివాసం %ఎ. చీశీ%. 14-353. గీతా మందిర్. మిర్యాలగూడ. నల్గొండ , జిల్లాకు చెందిన నాయొక్క డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్లు ,హాల్ టికెట్ నెంబర్ 19044104405053 ది 14-01-24 న బస్ స్టాండ్ నుండి మా ఇంటి కి స్కూటీ పై వెళుతుండగా పోయినవి. దొరికినవారు %ఎవశ్రీశ్రీ%. 9121029644 కి తెలియజేయగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
UBIN0514711@UNIONBANKOFINDIA.BANK
(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
28.11.2023 ప్రకారము రుణగ్రహీత శ్రీమతి ఉయరాని కొండ్ల భవాని వారి నోటీసులో తెలిపిన ప్రకారం రూ. 51,34,962.46 (మీరాపయము యాభై ఒక్క లక్షల యాభై నాలుగు వేల తొంబై ఆరు రూపాయలు మరియు వర్తించు వడ్డీ ఖర్చులు మరియు ఇతర ఖర్చులు) నవంబర్ 01 లోపుగా చెల్లించవలసి ఉన్నది.
స్థిరాస్తి వివరణ
తారీఖు: 14.02.2024, ప్రదేశం: హైదరాబాద్, సంతకం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్ సర్కిల్‌ని సందర్శించిన అశ్వినికుమార్ తివారీ

హైదరాబాద్ బ్యూరో నినాదం న్యూస్ : అశ్విని కుమార్ తివారీ, మేనేజింగ్ డైరెక్టర్ (కార్పొరేట్ బ్యాంకింగ్ అనుబంధ సంస్థలు) అధికారిక కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ సర్కిల్ (తెలంగాణ రాష్ట్రం)ని ఈ రోజు సందర్శించారు. పర్యటన సందర్భంగా అగ్ర కార్పొరేట్ క్లయింట్‌లతో సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ పర్యటనలో స్థానిక ప్రధాన కార్యాలయం, కోఠి, హైదరాబాద్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యకలాపాలను చేపట్టడం గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 41 కెడబ్ల్యు సోలార్ రూఫ్‌టాప్ ఫోటో వోల్టాయిక్ పవర్ ఆన్-గ్రిడ్ సిస్టమ్ ఏర్పాటు కోసం చెక్కును శంకర గురుకుల వేద పాఠశాల మేనేజింగ్ ట్రస్టీకి తివారి అందజేశారు.శ్రీ శంకర గురుకుల్ వేద పాఠశాల (ఎస్.ఎస్.జి.వి.పి), హైదరాబాద్, గురుకులం బోధనా విధానం ద్వారా వేద శాస్త్రాలు %ఉ% శాస్త్రాలలో జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి 1984 సంవత్సరంలో ఒక ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రారంభించబడింది. వి. శ్రీరామ్ మేనేజింగ్ ట్రస్టీ, స్వతహాగా వేద అధ్యయనాలలో ప్రావీణ్యం కలవాడు. పాఠశాలలో ప్రస్తుతం 150 మంది విద్యార్థులు ఉన్నారు.విద్యార్థులకు సాంప్రదాయ గురుకుల విధానం ప్రకారం భారతీయ సాంప్రదాయ వేద పారాయణంలో శిక్షణ ఇవ్వబడుతున్నది. విద్యార్థులకు గణితం, సాంఘిక శాస్త్రం, ఆధునిక శాస్త్రం, కంప్యూటర్ విద్యను కూడా బోధించడం ద్వారా వారిని సామాజిక విలువలు మరియు అవగాహనతో బాధ్యతాయుత మైన పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.ఈ సందర్భంగా ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ, ఏ పనిలో ఐనా విజయం సాధించడం మనం సేవ చేసే సమాజం యొక్క శ్రేయస్సుతో ముడిపడి ఉందని అన్నారు. ఎస్బిఐ ఈ సిద్ధాంతాన్ని విశ్వసిస్తున్నామని, అందువల్ల విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారించే కార్యక్రమాలలో తమ బ్యాంకు చురుకుగా పాల్గొంటుందని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతను స్వీకరించడం ద్వారా, తమ వాటాదారులతో బంధాలను బలోపేతం చేస్తామన్నారు. సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తామని మరియు అందరికీ మెరుగైన మరియు మరింత సమానమైన భవిష్యత్తును నిర్మించడంలో దోహదపడతామని చెప్పారు. పర్యావరణ సుస్థిరత, పునరుత్పాదక మరియు గ్రీన్ ఎనర్జీ పట్ల నిబద్ధతను ప్రదర్శించడానికి, ఈ రోజు షామీర్‌పేట పొన్నాల గ్రామం వద్ద ఉన్న శ్రీ శంకర గురుకుల వేదపాఠశాలకు సోలార్ పవర్ సిస్టమ్ కోసం ? 18.00 లక్షలు విరాళంగా అందించామన్నారు. ఈ పాఠశాల విద్యార్థులకు వేదాలు, ఉపనిషత్తులు మరియు పురాణాలపై జ్ఞానాన్ని అందజేస్తోందని, ఇది చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఈరోజు మనం సరస్వతి పూజ (వసంత పంచమి) జరుపుకుంటున్నామని, మాత సరస్వతి దేవి ఆశీస్సులతో, మనమందరం జ్ఞానాన్ని పొందాలని కోరుకుంటామని మనందరికీ తెలుసునని అన్నారు. ఈ పవిత్రమైన రోజున వేద మంత్రోచ్ఛారణలు, వేద శ్లోకాలు మరియు వేద శాస్త్రాల ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని మరియు శిక్షణను అందిస్తున్న సంస్థ కోసం తమ వంతు కృషిగా సహాయం చేయడానికి ఇది ఒక ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. సిఎస్ఆర్ కార్యాచరణలో భాగంగా, వేద పాఠశాలకు సౌర విద్యుత్ వ్యవస్థ అందించడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణ సుస్థిరత కోసం ఈ కార్యాచరణను చేపట్టామన్నారు. ఇది నిరంతర విద్యుత్ సరఫరాను ప్రారంభించడమే కాకుండా పాఠశాలకు విద్యుత్ బిల్లులను ఆదా చేయడంలో సహాయపడుతుందని అన్నారు. ఈ పొదుపు మరింత మంది విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి నిధులను ఉపయోగించుకోవడానికి వారికి ప్రత్యేకమైన అవకాశాన్ని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల చొరవ చాలా మంది విద్యార్థులను వేద విద్యలను అభ్యసించడానికి ప్రేరణనిస్తుందని కొనియాడారు. సౌర యూనిట్లకు నిధులు సమకూర్చడం అనేది బ్యాంక్ యొక్క గ్రీన్ ఇనిషియేటివ్ అని, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుదన్నారు. తమ బ్యాంక్ మాతృభూమి యొక్క భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి ఇటీవల గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్లను కూడా ప్రారంభించిందని గుర్తు చేశారు.శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల మేనేజింగ్ ట్రస్టీ వి. శ్రీరామ్ తమ పాఠశాల కృషిని గుర్తించి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ పాఠశాలకు 41కిలోవాట్స్ సోలార్ రూఫ్‌టాప్ ఫోటోవోల్టాయిక్ పవర్ ఆన్-గ్రిడ్ విరాళాన్ని అందించి మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన అధికారులు రమేష్ రావు (నిజియం-సిసిజి - దేబాశిష్ మిత్ర, (జనరల్ మేనేజర్ ఎన్.డబ్ల్యు-2,) శ్రీమతి విద్యా రాజా (జనరల్ మేనేజర్, సిసిఆర్జీఓ, హైదరాబాద్), డిప్యూటీ జనరల్ మేనేజర్లు సర్కిల్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

గ్రేడియంట్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్
CIN: L66120TG1992PLC014317
నం. 306, 3వ అంతస్తు, మేఫెయిర్ గార్డెన్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500034, ఇ-మెయిల్: gradientinfotd@gmail.com, వెబ్‌సైట్: www.gradientinfoteinment.com
31 డిసెంబర్, 2023 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు అడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం
(మొత్తం సమాచారము మినహాయించి రూ. లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు 31-12-2023	31-12-2022	సంవత్సరపు ముగింపు 31-03-2023
		అడిట్ కానివి		అడిట్ అయినది
		1	2	3
1	కార్యకలాపాల నుండి మొత్తము ఆదాయము	220.70	55.41	91.30
2	నికర లాభం/నష్టం	135.59	48.46	70.29
3	వడ్డీకి మరియు పన్నుకు ముందు లాభం(నష్టం) (పన్ను, తరుగుదల/రుణమాఫీ మరియు/లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	85.11	6.95	12.01
4	వడ్డీకి మరియు పన్నుకు ముందు లాభం(నష్టం) (పన్ను, తరుగుదల/రుణమాఫీ మరియు/లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	85.11	6.95	12.01
5	పన్నుకు ముందు లాభం(నష్టం) (అసాధారణ అంశాలకు పూర్వము)	85.11	6.95	9.01
6	పన్నుకు ముందు లాభం(నష్టం) (అసాధారణ అంశాలకు పూర్వము) మరియు పన్నుకు ముందు లాభం(నష్టం) (పన్ను, తరుగుదల/రుణమాఫీ మరియు/లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	85.11	6.95	9.01
7	పన్నుకు బాద్యత సంవత్సరం	3942.5	2251.74	3022.50
8	ఒక ఎక్విటీ షేరుకు సంపాదనలు (కొనసాగించిన మరియు నిలుపుదలచేసిన కార్యకలాపాలకు సంబంధించిన) (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (సంవత్సరమునకు కానివి) (ఎ) బేసిక్ (బి) డైల్యూటెడ్	0.22	0.05	0.05

గమనిక: ఎలి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో పైన తెలిపిన త్రైమాసిక ఫలితాల వివరణాత్మక నిబంధనలను దాఖలు చేయబడ్డాయి. త్రైమాసిక ఫలితాల పూర్తి నిబంధనలను కంపెనీ యొక్క ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచారు.
బోర్డు తరపున మరియు దాని తరపున
సంతకం/-
వికాస్ రావ్ పాడూరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 03130072
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14.02.2024

మార్చి 14 వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

ఓటరు జాబితా దరఖాస్తు గడువు

-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

- డ్రాఫ్ట్ ఓటరు జాబితా ఫిబ్రవరి 24న, తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న ముద్రణ

-అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఫారం 18 ద్వారా తమ దరఖాస్తు సమర్పించాలి

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 14 నినాదం న్యూస్ : ఉమ్మడి వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ జిల్లాల గ్రాజ్యూట్ ఎమ్మెల్సీ స్థానానికి ఓటరు జాబితా లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు మార్చి 14 వరకు గడువు ఉందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు వచ్చేందుకు మాత్రమే ఫిబ్రవరి 6 వరకు గడవని, ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని, తుది ఓటరు జాబితా కోసం నూతన ఓటర్ల నమోదు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, మార్చి 14 వరకు నూతన ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 1 2023 ప్రమాణ తేదీగా ఓటరు జాబితా తయారు చేస్తున్నామని, నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాల కంటే ముందు అనగా నవంబర్ 1 2020 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్లంతా ఫారం 18 ద్వారా తమ ఓటు హక్కు దరఖాస్తును మార్చి 14 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు దరఖాస్తు సమర్పించే సమయంలో ఫారం 18 తో పాటు డిగ్రీ, డిప్లమా, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులు గెజిటెడ్ అధికారులతో ధృవీకరించి దరఖాస్తు నమోదు చేయాలని, బల్క్ దరఖాస్తులు పోస్టు ద్వారా గానే ఒక వ్యక్తి గాని సమర్పిస్తే వాటిని ఆమోదించడం జరగదని , వివిధ సంస్థలు వాటిలో పని చేసే అర్హులైన స్టాఫ్ దరఖాస్తులు ఒకేసారి సమర్పించవచ్చని, ఒక కుటుంబానికి చెందిన దరఖాస్తుల సైతం ఒకరు సమర్పించవచ్చని తెలిపారు. ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ స్థానానికి ఓటరు నమోదు గడువు మార్చి 14 వరకు ఉన్నందున అర్హులైన ఓటర్లందరూ సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జర్నలిస్టుల సహకారంతోనే

శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం

- తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్.
- సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు.

తొర్రూరు ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):
జర్నలిస్టుల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని, అక్రమ వ్యాపారాలు సంఘవిద్రోహశక్తులను అరికట్టాలంటే జర్నలిస్టుల సహకారం ఎల్లవేళలా ఉండాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్ అన్నారు. బుధవారం తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జర్నలిస్టులు మొక్కను బహుకరించి... శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో మా సహకారం ఎల్లవేళలా మీకు ఉంటుందని... శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ సంజీవ్ మాట్లాడుతూ ఏ సమాచారమైనా ముందుగా తెలిసేది జర్నలిస్టు సోదరులకే నని... శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ విషయమైనా జర్నలిస్టుల దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేసి శాంతి భద్రతల విషయంలో మీడియా పాలుపంచుకోవాలని కోరారు. అక్రమ వ్యాపారాలు సంఘ విద్రోహ శక్తులు ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎల్లవేళలా మీడియా సోదరుల సహకారం ఉండాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME
I, PIDAMARTHY RAJAN BABU (Old Name) S/o. Saidulu, R/o. D.No. 7-293, Post Office Road, Neredcherla, Nalgonda, Telangana. I have changed my name to PIDAMARTHI RAJAN BABU (New Name). Here after my name is known as PIDAMARTHI RAJAN BABU (New Name) forever.

Mahaveer Infoway Ltd
మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్
CIN: L65910TG1991PLC012704
సమీపము: ఎస్.బి.ఐ. బ్యాంక్, సనత్‌నగర్ బ్రాంచ్, సనత్‌నగర్ బ్రాంచ్ పక్కన, సర్వే నెం. 7-1-24/2ఇ, 301/ఎ, దుర్గ మీనార్ అపార్ట్మెంట్స్, స్కైలైన్ స్క్వేర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016
ఫోన్: 91-40-66134054, Fax: 91-40-66134055, Email: INFO@MINFY.COM, Web: WWW.MINFY.COM
31.12.2023న త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు పరీక్షకుడు మరియు స్వతంత్ర అడిట్ కాని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షలలో)

	వివరములు	త్రైమాసికపు ముగింపు 31.12.2023 అడిట్ కానివి	30.09.2023 అడిట్ కానివి	31.12.2022 అడిట్ కానివి	తొమ్మిది నెలల ముగింపు 31.12.2023 అడిట్ కానివి	31.12.2022 అడిట్ కానివి	సంవత్సర ముగింపు 31.03.2023 అడిట్ అయినవి
1	కార్యకలాపాల నుండి మొత్తము ఆదాయము	159.74	167	112.1	483.43	277.71	410.56
2	వడ్డీకి పన్నుకు ముందు లాభం/(నష్టం) (పన్ను, తరుగుదల/రుణమాఫీ మరియు /లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	19.65	17.3	10.36	47.20	23.78	40.96
3	వడ్డీకి పన్నుకు ముందు లాభం/(నష్టం) పన్నుకు ముందు (మినహాయింపుకు మరియు /లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	19.65	17.3	10.36	47.20	23.78	40.96
4	వడ్డీకి పన్నుకు ముందు లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయింపుకు మరియు /లేదా అసాధారణ అంశాలకు పూర్వము)	19.65	17.3	10.36	47.20	23.78	33.31
5	పన్నుకు ముందు మొత్తం సమగ్ర ఆదాయం (వడ్డీకి పన్నుకు లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగి/(నష్టాలు)	19.65	17.3	10.36	47.20	23.78	(31.03)
6	ఒక్కొక్క ఈక్విటీ షేరుకు ఆదాయం రూ. 10/- (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాలు కొరకు)	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)
	ఎక్విటీ షేర్ మూలధనం	550.90	550.90	550.90	550.90	550.90	550.90
	(ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున)						
	ఒక్కొక్క షేరుకు ఆదాయములు అసాధారణ అంశాలకు ముందు/తరువాత (ఒక్కొక్కటి రూ. 10/-) (సంవత్సరమునకు కానివి)	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)
	బేసిక్:	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)
	డైల్యూటెడ్:	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)

స్వతంత్ర ఆడిట్ ఫలితాల ముఖ్య సమాచారం

వివరములు	త్రైమాసికపు ముగింపు 31.12.2023 అడిట్ కానివి	30.09.2023 అడిట్ కానివి	31.12.2022 అడిట్ కానివి	తొమ్మిది నెలల ముగింపు 31.12.2023 అడిట్ కానివి	31.12.2022 అడిట్ కానివి	సంవత్సర ముగింపు 31.03.2023 అడిట్ అయినవి
కార్యకలాపాల నుండి మొత్తము ఆదాయము	159.74	167	112.1	483.43	277.71	410.56
లాభం/(నష్టం) అసాధారణ అంశాలు మరియు పన్నుకు ముందు	19.65	17.3	10.36	47.20	23.78	40.96
లాభం/(నష్టం) పన్నుకు ముందు	19.65	17.3	10.36	47.20	23.78	40.96
లాభం/(నష్టం) పన్ను తరువాత	19.65	17.3	10.36	47.20	23.78	33.31
మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/(నష్టం) కలిగి ఉన్నాయి)	19.65	17.3	10.36	47.20	23.78	(31.03)
చెల్లించిన ఈక్విటీ షేర్ మూలధనం (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున)	550.90	550.90	550.90	550.90	550.90	550.90
ఒక్కొక్క షేరుకు ఆదాయములు అసాధారణ అంశాలకు ముందు/తరువాత (ఒక్కొక్కటి రూ. 10/-) (సంవత్సరమునకు కానివి)	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)
బేసిక్:	0.36	0.31	0.19	0.86	0.42	(0.56)

గమనికలు:
ఎ) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు డైరెక్టర్ బోర్డుచే 14 ఫిబ్రవరి, 2024 జరిగిన సమావేశంలో ఆమోదించబడినవి.
బి) సెబి (లిస్టింగ్ బాధ్యతలు మరియు వెల్లడింపులు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు ఆర్థిక ఫలితాలపై వివరణాత్మక నిబంధనలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలు చేయబడినవి. పైన తెలిపిన 30 డిసెంబర్, 2023 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు పరీక్షకుడి మరియు స్వతంత్ర ఆర్థిక ఫలితాల పూర్తి సారాంశము స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు దయచేసి వెబ్‌సైట్ www.minfy.com వద్ద చూడాలి అర్థము గలదు.
మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్ తరపున
సంతకం/
శ్రీ జగదీశ్ ఖైతాన్,
డైరెక్టర్ & చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
(DIN: 00043840)
ప్రదేశము: హైదరాబాద్
తేదీ: 14.02.2024

సంపాదకీయం

బుల్డోజర్ సంస్కృతిని తీవ్రంగా తప్పు పట్టిన ఆమ్నెస్టీ

కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్థనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేతపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు? పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్థకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేత వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు. ఉత్తరాఖండ్‌లో వాల్హ్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చివేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!

పుతిన్ వెనక్కితగ్గితే హత్యచేస్తారు

ఉక్రెయిన్‌తో యుద్ధంలో పుతిన్ ఓడిపోడు

ఎల్లన్ మస్క్ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : టెస్లా కంపెనీ ఓనర్ ఎల్లన్ మస్క్(%జుశ్రీశీఅ వీబంఎ%) ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఒక వేళ ఉక్రయిన్ యుద్ధం నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెనక్కి తగ్గితే, అప్పుడు అతన్ని హత్య చేసినా ఆశ్చర్యంలేదన్నారు. సోమవారం ఓ సభలో ఎల్లన్ మాస్క్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో పుతిన్ ఓడిపోడు అని ఎల్లన్ మాస్క్ స్పష్టం చేశారు. యుద్ధంతో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌కు మరింత సహాయాన్ని అందించడానికి అమెరికా సేనేట్‌లో బిల్లు పెట్టిన నేపథ్యంలో మస్క్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వార్‌లో పుతిన్ ఓడిపోరన్న అభిప్రాయాలను మస్క్ సమర్తించారు. ఉక్రెయిన్ గెలుస్తుందనే కల్పిత ప్రపంచంలో ఉండవద్దని పేర్కొన్నారు. బిల్లుకు మద్దతు ఇవ్వడం అంటే.. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని పొడిగించడమే అవుతుందన్నారు ఎల్లన్ మాస్క్. యుద్ధాన్ని కొనసాగించాలన్న వత్తిడి పుతిన్‌పై ఉందన్నారు. ఒకవేళ ఆయన వెనక్కి తగ్గితే, అప్పుడు ఆయన్ను హతమారుస్తారని మస్క్ పేర్కొన్నారు. 95 బిలియన్ల డాలర్ల సాయాన్ని అందించేందుకు అమెరికా సేనేట్‌లో బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. ఉక్రెయిన్, రష్యా దేశాల మరణాలు రెండు వైపులా ఆగాలని ఆశిస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఒకవేళ రష్యాలో ప్రభుత్వం మారాలని భావిస్తే, అప్పుడు దానికి తగిన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. కానీ ఆ వ్యక్తి పుతిన్ కన్నా కఠిన వ్యక్తే అయి ఉంటాడని ఆయన పేర్కొన్నారు.

జైపూర్‌లో రాజ్యసభకు సోనియా నామినేషన్

జైపూర్ : కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. రాజస్థాన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆమె జైపూర్‌లో నామినేషన్ దాఖలు చేశారు. సోనియా వెంట రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ), మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్, ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ ఉన్నారు. రాజస్థాన్‌లో 10 రాజ్యసభ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో తమ బలాబలాల ప్రాతిపదికన అధికార బీజేపీకి రెండు, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు ఒక సీటు దక్కనుంది. బీజేపీ అభ్యర్థులుగా మాజీ మంత్రి చున్నిలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్‌లను ఎంపిక చేసింది. రాష్ట్ర అసెంబ్లీలో 200 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి 115, కాంగ్రెస్‌కు 70 సీట్లు ఉన్నాయి. పోటీ జరిగినప్పుడు ఒక రాజ్యసభ సీటును గెలుచుకోవడానికి కనీసం 67 ఓట్లు అవసరం. కాగా సోనియా.. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 1998-2022 మధ్య దాదాపు 22 సంవత్సరాలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి ఐదుసార్లు లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాయ్‌బరేలీ నుంచి ఈసారి ప్రయాంకాగాంధీ పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేదు. అయితే ఈసారి ఆ స్థానం నుంచి సోనియా తప్పుకోవడం వల్ల ప్రియాంకకు లైన్‌క్లియర్ అయినట్టుగా తెలుస్తోంది. రాయ్‌బరేలీ కాంగ్రెస్‌కు కంచుకోటలాంటిది. దీంతో ప్రియాంక ఇక్కడ ఈజీగా గెలిచే అవకాశం ఉంటుంది.

బండ్ల గణేష్‌కు ఏడాది జైలు శిక్ష

చెక్ బౌన్స్ కేసులో కీలకతీర్పు

ఒంగోలు : చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించింది. ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో చెక్ బౌన్స్ కేసు విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనల తర్వాత న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.బండ్ల గణేష్ కు ఏడాది జైలు శిక్ష విధించారు. రూ. 95 లక్షల జరిమానా కూడా విధించారు. కోర్టులో విచారణకు బండ్ల గణేష్ స్వయంగా హాజరయ్యారు. తీర్పుపై అప్పీలు చేసుకునేందుకు న్యాయస్థానం నెలరోజుల గడువు కూడా ఇచ్చింది. జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద 2019లో బండ్ల గణేష్ రూ. 95 లక్షలు తీసుకున్నారు. సదరు వ్యక్తికి పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ పేరుతో బండ్ల గణేష్ చెక్కు ఇచ్చారు. అయితే ఈ చెక్ బౌన్స్ అయ్యింది. ఈ నేపథ్యంలో జెట్టి వెంకటేశ్వర్లు .. బండ్ల గణేష్ పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కోర్టును ఆశ్రయించారు. ఈ చెక్ బౌన్స్ కేసుపై ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ చేపట్టారు.

తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ

హైదరాబాద్ : తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదితీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురుపాలక శాఖ.. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన న్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లను తెలంగాణ ఆబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

బీజేపీతో పొత్తు కోసం ఎందుకీ పెంపర్లాట!

ప్రధాని మోడీ ఇప్పుడు దేశంలోనే అత్యంత శక్తివంతమైన నేత. పదేళ్ళ క్రితం ప్రధాని పదవిని అలంకరించిన నాటి నుంచి ఆయన అంతకంతకు శక్తివంతుడవుతున్నారు. ఇదే సమయంలో ఇంటా బయట ఆయనంటే గిట్టని నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ జాబితాలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారనేది బహిరంగ రహస్యం. ఒకప్పుడు తనను అరెస్ట్ చేస్తా అన్న చంద్రబాబును మెడీ అంత సులభంగా మరిచిపోరు. కానీ కొన్ని రాజకీయల లెక్క దృష్ట్యా 2014లో బాబుతో కలిసి మోడీ ఎన్నికలకు వెళ్లారు. నిజానికి అప్పుడే పక్కన పెట్టాలి. కానీ ఎందుకనో, ఎవరి ప్రోద్బలమో, వత్తిడో, మొత్తానికి కలిసి వెళ్లారు. దాని నుంచి చంద్రబాబు బాగానే లాభపడ్డారు. ఆంధ్రలో కమలం పార్టీకి తనకంటూ పెద్దగా బలం లేదు. కానీ దానితో పొత్తున్న ప్రధాన పార్టీ గెలుపు అవకాశాలను అది మెరుగుపరుస్తుంది. 2014లో అదే జరిగింది. కానీ మోడీ వ్యవహార శైలి ఏమిటి అనేది తరువాత అర్థమైంది బాబుకు. దాంతో చంద్రబాబు, ఆయన రాజకీయ పార్టనర్ పవన్ కళ్యాణ్ భాజపా మీద విరుచుకుపడి బంధాన్ని తెంచుకున్నారు. ఐతే, వారు ఊహించని విధంగా 2019లో జగన్ సిఎమ్ అయ్యారు. మోడీ వద్దనుకంటే జగన్ వచ్చాడు. దాంతో పవన్ మళ్లీ బీజేపీతో భాయి భాయి అంటూ చేయి కలిపారు. బాబు కేసు మాత్రం అప్పటి నుంచి బీజేపీ వద్ద పెండింగ్‌లో ఉంది. చంద్రబాబు ను భాజపాకు మళ్లీ దగ్గరకు చేసేందుకే పవన్ చేయని ప్రయత్నం లేదు. కానీ, గడచిన నాలుగున్నర ఏళ్లలో బీజేపీ కేంద్ర నాయకత్వం -జగన్ మధ్య కెమిస్ట్రీ బ్రహ్మాండంగా ఉంది. అందువల్ల బాబుతో కలిసే అవసరం బీజేపీకి ఏమాత్రం కనిపించలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి మారింది. జగన్‌కు గడ్డుపరిస్థితులు ఎదురయ్యే అవకాం కనిపిస్తోంది. అయితే గెలిచినా ఓడినా జగన్ కేసుల భయంతో మోడీకి దూరంగా వెళ్లరు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తారు. అందువల్ల జగన్ మోడీతోనే వుంటారు. కానీ మోడీ పవర్ లోకి రావడంతో కాస్త అటు ఇటు ఏమన్నా అయితే ఆ చాన్స్ కూడా తీసుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదు. బెంగాల్ లో మమత ను కాంగ్రెస్ తెగ్గొట్టారు. బీహార్ లో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఏపీ వంతు. చంద్రబాబు ప్రస్తుత కాంగ్రెస్ కూటమిలో లేరు. కానీ ఎన్నికల తరువాత ఏం జరుగుతుందో తెలియదు. అందుకే ముందే దగ్గరకు తీసే ఆలోచనలో బీజేపీ నాయకత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. మొత్తం మీద ఇన్నాళ్లు మోడీని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం కేడర్ ఇప్పుడు దానికి మద్దతుగా నిలవక తప్పదు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్నారని, రాజధాని రైల్వే లైన్ కు వెయ్యి రూపాయలు ఇచ్చారని మండిపడిన నోటితోనే ఇప్పుడు ప్రజలను బీజేపీ కోసం ఓటు అడగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ కలయిక ఇప్పుడు బాబుకు ఏ మేరకు మేలు చేస్తుంది అనేది ప్రశ్నార్థకమే!

ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా బెదిరింపులు

ఓ వ్యక్తి ప్రధానిని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : తన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ, రైతులు ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. పంటకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)తో పాటు రైతులకు, రైతు కూలీలకు ఫించన్లు, లఖీంపూర్ ఖేరీ బాధితులకు ఆర్థిక సాయం వంటి పలు రకాల డిమాండ్లతో 'ఢిల్లీ చలో' మార్చ్‌కి బయలుదేరారు. ఇదిలా ఉంటే, వీరిని అడ్డుకునేందుకు పోలీసులు, కేంద్ర బలగాలు హర్యానా-ఢిల్లీ సరిహద్దుల్లో మోహరించాయి. నిన్నటి నుంచి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతోంది. వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్‌లను పోలీసులు ప్రయోగించి వారిని అడ్డుకుంటున్నారు. ఇదిలా ఉంటే తాజాగా రైతుల ఆందోళనలో పాల్గొంటున్న పలువురు వ్యక్తులు ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓ వ్యక్తి ప్రధానిని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వివాదాస్పదమయ్యాయి. "గతంలో పంజాబ్ వచ్చిన సమయంలో ప్రధాని మోడీ తప్పించుకున్నారని, ఈ సారి పంజాబ్ వస్తే అతడిని ఎవరూ రక్షించలేరు" అంటూ చేసి వ్యాఖ్యల వైరల్ అయ్యాయి. 2022, జనవరి నెలలో ప్రధాని మోడీ పంజాబ్ పర్యటన సమయంలో ఫిరోజ్‌పూర్ వద్ద భద్రత ఉల్లంఘన జరిగింది. ఓ ఫ్లై ఓవర్‌పై కొన్ని నిమిషాల వరకు ఆయన కాన్వాయ్ అక్కడి నిలిచిపోయింది. పంజాబ్ పోలీసులు సరైన భద్రత కల్పించలేకపోవడంతో నిరసనకారులు ప్రధాని కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు పంజాబ్ పోలీసులను సస్పెండ్ చేశారు. రైతులు మొత్తం 12 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుంచారు. రైతు సంఘం నాయకులు జగ్జీత్ సింగ్ దల్వాల్ మరియు సర్వన్ సింగ్ పంధేర్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ పిలుపునిచ్చాయి. స్వామినాథన్ కమిషన్ నివేదికలో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) హామీ చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి రుణమాఫీ చేయాలని, రైతులకు, రైతు కూలీలకు పింఛన్లు అందించే పథకాన్ని కూడా డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2020ని రద్దు చేయాలని రైతులు కోరారు మరియు 2013 భూసేకరణ చట్టాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 (ఎంజిఎన్ఆర్ఇజిఎ) కింద సంవత్సరానికి 200 రోజుల ఉపాధి మరియు రూ. 700 రోజువారీ వేతనం అందించాలని, వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కూడా రైతులు విజ్ఞప్తి చేశారు.

43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

186 మంది విదేశీయులపైనా బహిష్కరణ వేటు

న్యూఢిల్లీ : మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు. "బాయ్‌కాట్ మాల్దీవులు" హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. ఈ వివాదంతో మాల్దీవ్స్ పర్యాటక ఇండస్ట్రీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది.ఇదిలా ఉంటే, మరోసారి మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరిని కనబరిచింది. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే పేరుతో 43 మంది భారతీయులతో సహా 12 వేర్వేరు దేశాలకు చెందిన 186 మంది విదేశీయులను బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు. అయితే, వారి బహిష్కరణ తేదీ ఇంకా తెలియరాలేదు. బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న విదేశీయులు అక్రమంగా దేశంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను మూసేసే ప్రయత్నాలను చేపట్టామని మాల్దీవుల హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 186 మంది విదేశీయు లను బహిష్కరించినట్లు మాల్దీవుల ఇమ్మిగ్రేషన్ కంట్రోలర్ షమాన్ వహీద్ తెలిపారు. అయితే, చైనా నుంచి ఒక్క వ్యక్తి కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే, ముయిజ్జూ మాల్దీవుల్లో ఉన్న భారత సైనికులు వెళ్లాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధారణంగా మాల్దీవు లకు ఎన్నికైన ఏ అధ్యక్షుడైనే ముందుగా భారత్‌ని సందర్శిస్తుంటారు. అయితే, ఈ సారి ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లారు.

జయప్రదకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

రాంపూర్, ఫిబ్రవరి 14 : ప్రముఖ నటి, మాజీ ఎంపీ జయప్రదను అరెస్టు చేయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాంపూర్ ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల వారెంట్ జారీ చేసింది. 2019లో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆమెపై రెండు కేసులు నమోదు కాగా, వాటి విచారణకు ఆమె హాజరు కాలేదు. దీంతో ఆమెను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ఈనెల 27న హాజరు పరచాలని ఆదేశించింది. యప్రద 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా తరఫున రాంపూర్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఈ క్రమంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ కౌమరి, స్వార్ పోలీస్ స్టేషన్లలో ఆమెపై రెండు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ప్రజ ప్రతినిధు ల కోర్టులో విచారణలో ఉన్నాయి. అయితే, విచారణలో భాగంగా అనేక సార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. ఇప్పటివరకు ఏడుసార్లు వారెంట్ జారీ చేసినా, పోలీసులు అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో న్యాయస్థానం ఆమెకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణ ఈనెల 27కు వాయిదా వేసింది.

వైసీపీలో మొదలైన సంప్రదింపుల పర్వం

అమరావతి, ఫిబ్రవరి 14 : ఓ వైపు రాజ్యసభ ఎన్నికలు.. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తమవ్వాల్సిన సమయంలో.. టికెట్లు కోల్పోయిన ఎమ్మెల్యేల అసంతృప్తి వైకాపా పెద్దలకు ఇబ్బందికరంగా మారింది. రాజ్యసభకు సంబంధించి రాష్ట్రంలో మూడు ఖాళీలకు జరుగుతున్న ఎన్నికల్లో వైకాపా ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దించింది. ఒకవేళ తెదేపా అభ్యర్థిని పోటీ పెడితే ఎక్కడ అసంతృప్త ఎమ్మెల్యేలు తమకు చుక్కలు చూపిస్తారోననే ఆందోళనలో ఉన్న వైకాపా పెద్దలు కొన్నిరోజులుగా ఆయా ఎమ్మెల్యేలతో బృందాలుగా, వ్యక్తిగతంగా సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నెల 8న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కొందరు అసంతృప్త ఎమ్మెల్యేలతో మాట్లాడి వారిని ఊరడించే ప్రయత్నం చేశారు. 'కోపమెందుకు.. రండి కాపీ తాగుతూ మాట్లాడుకుందాం' అంటూ వారిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఆయన ఆహ్వానం మేరకు మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం సీఎం కార్యాలయానికి వచ్చి జగన్‌ను కలిసి మాట్లాడారు. ఆయన సిటింగ్ స్థానమైన ఆలూరులో మరో సమన్వయకర్తను నియమించారు. జయరాంను కర్నూలు లోక్‌సభ స్థానానికి మార్చారు. కానీ, తాను ఆలూరులోనే కొనసాగుతానని ఆయన పట్టుబట్టారు. సీటు మార్చినప్పటి నుంచి పార్టీకి అందుబాటులో లేకుండాపోయారు. ఈ నేపథ్యంలో సీఎం ఆయన్ను పిలిపించి మాట్లాడారు. అయితే సీఎం ఏం చెప్పారు.. అందుకు జయరాం సమ్మతించారా.. అనే విషయాలు బయటకు రాలేదు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని కూడా సీఎం ఆహ్వానించారు. ఆయన కలుస్తారా.. లేదా అనేది తేలాల్సి ఉంది. ఉమ్మడి విజయనగరం జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సీఎంను వేర్వేరుగా కలిసి టికెట్ల గురించి మాట్లాడారు. పలమనేరుకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని శ్రీనివాసులు కోరారు.

మేడారం భక్తులకు ఇంటికే ప్రసాదం!

హైదరాబాద్ : మేడారం జాతర ప్రసాదాన్ని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే ఇంటికి పంపుతామని ఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు దేవాదాయశాఖతో సంస్థ లాజిస్టిక్స్ విభాగం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో ఆర్టీసీకి చెందిన అన్ని కార్గో (లాజిస్టిక్స్) కౌంటర్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, బస్‌డిపోల పరిధిలో విధులు నిర్వ హించే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లనూ సంప్రదించవచ్చని సూచించింది. లాజిస్టిక్స్ కేంద్రాలకు వెళ్లలేని భక్తులు పేటీఎం ఇన్‌సైడర్ పోర్టల్‌లో లేక ఆర్టీసీ యాప్‌లో ఈ నెల 14 నుంచి 25 వరకు మేడారం జాతర ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చని వెల్లడించింది. పూర్తివివరాలకు 040 694400 00 నంబర్‌లో సంప్రదించాలని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

పోతపోసిన భక్తి కైత-మన పోతన!

శుకుడు పరీక్షిత్తుతో.. భూవరా! కారాగృహంలో ప్రకటమైన ఆ పిల్లవాడు ధారాధర దేహుడు- నల్లని మబ్బుల నిగారింపుల దేహంతో పురిటిల్లు ఉల్లసిల్ల (ఆనందింప) చేస్తున్నాడు. ఆజాను చతుర్బాహుడు- మోకాళ్ల వరకు పొడవైన అతని నాలుగు చేతులలో శంఖ, చక్ర, గద, అరవిందాలు కనువిందుగా వెలుగొందుతున్నాయి. అతడు సరసీరుహాక్షుడు- శతపత్రా (పద్మా)ల వంటి అందాల నేత్రాలు కలవాడు. అతని వక్షఃస్థలం విశాలం. కంఠంలో కౌస్తుభరత్నం వింత కాంతులను వెలువరిస్తున్నది. కమనీయమైన కటిసూత్రం- మొలతాడు, కంకణాలు, భుజకీర్తులతో గాత్రం రమణీయంగా ఉంది. ఇమ్ముగ శ్రీవత్సమనే మచ్చ రూపంగా ఇల్లాలు లచ్చి (ఇందిర)కి నెలవైన రొమ్ము కలవాడు. కుండలాల కాంతులతో నుదుటి (లలాటం) మీది ఉంగరాల వంటి ముంగురులు రంగులీనుతున్నాయి. మకుటం (కిరీటం)లోని వైడూర్యమణుల నిగనిగలు వగలు పోతున్నాయి. రాజా! ఆ కన్నవాడు చిన్నవాడుగా ఉన్నా ఈ అన్ని దివ్య లక్షణాలతో పున్నమి చంద్రుని కన్

మతం మైలేజే బిజెపి నైజం

- మతోన్మాదం ఫాసిజంపై పోరాటమే తాంద్ర కుమార్‌కు నివాళి
- యంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయాల అశోక్ ఓంకార్

శేరిలింగంపల్లి-నినాదం న్యూస్: తాంద్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల స్మారక స్తూపం నుండి యంఏ నగర్ వరకు ఎంసిపిఐ యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అంతరం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు నిరసనగా జరిగిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా యంసిపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుత దేశంలో మతం మైలేజిని పొందటమే బిజేపి నైజమని అన్నారు. పది సంవత్సరాల మతపాలనాతో దేశాన్ని మతోన్మాద ఫాసిస్టు విధానాలను పెంచిపోసించిదని అన్నారు.ప్రస్తుత రాబోయే ఎన్నికలలో మతం మైలేజిని పొందటానికి అనేక జిత్తులమారి మత ఆర్థిక విధానాలను ప్రజల పైన మోపుతుందని అన్నారు. దేశంలో మైనార్టీ వర్గాలకు ప్రజలకు రక్షణ లేదని అది బిజెపి ప్రభుత్వం ద్వారానే స్పష్టత అయిందని బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ ధర్మాలను రాజ్యాంగ వ్యవస్థను కొల్లగొట్టి ఆ స్థానంలో మనుధర్మ విధానాన్ని బలపరుస్తుందని ఆరోపించారు.ఇప్పటికే ప్రశ్నించే గొంతుల పైన అనేక కాంక్షలు పెడుతూ జైలలో పెట్టిందని అన్నారు. గతంలో సెక్యులర్ పేరుతో పరిపాలన చేసిన కాంగ్రెస్ అవలంబించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థని ప్రస్తుతం మరో కోణంలో బిజెపి పెంచి పోషిస్తుందని ఆరోపించారు. బిజెపి మతం ఫాసిజం పెట్టుబడి

దారి ఆర్థిక విధానాలను దేశాన్ని మరింత దిగజార్చే విధానాల అవలంబిస్తున్నాయని,దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని ఆ పోరాటంలో భాగమే రైతులు కార్మికులు సంఘటితంగా చేస్తున్న సమ్మె ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ పిలుపు అని ఉన్నారు. అమలుపరుస్తున్న మిత్రపక్షాలను 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా మెజార్టీ ప్రజలు పనిచేయాలని పిలుపునిచ్చారు. మతం మైలేజీని పొందడానికి ఎత్తులు చిత్తులు వేస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పడమే కామ్రేడ్ తాంద్ర కుమార్ కి ఘనమైన నివాళు లని అన్నారు. కామ్రేడ్ తాంద్ర కుమార్ ఎంసిపిఐ యు పోరాటాలను బలపరుస్తూ అనేక త్యాగాలు చేసి పార్టీలో ఉన్నతమైన బాధ్యతలకు ఎదిగారని ఆ కోణంలో స్వార్థం కాకుండా నిస్వార్థ లక్ష్యంతో పార్టీకి పనిచేస్తూ అనేకమంది నాయకత్వాన్ని పార్టీకి అందించాలని తెలియజేశారు. ఆయన త్యాగం స్మరించదగినదని గుర్తు చేశారు.నేటితరం వారి ఆశీస్సులు పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మతం ఫాసిజం తదితర అంశాలపై పోరాడాలని అన్నారు.అనంతరం యంసిపిఐ యు పొలిట్ బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం మాట్లాడుతూ.. తాంద్ర కుమార్ కబ్జాదారులకు దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడారని వాటి బలంగానే గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో పేదలకు అనేక ఇళ్ల స్థలాలు దక్కాయని అన్నారు. అనంతరం మియాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాంద్ర కుమార్ గారి స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను కామ్రేడ్ కాటం నాగభూషణం, చిత్రపటానికి శావణ పూడి నాగరాజు పూలదండ వేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఇంకా కేంద్ర కమిటీ సభ్యులు శ్రావణపుడి నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ వసు కుల మట్టయ్య గోని కుమారస్వామి పెద్దారపు రమేష్ మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె మల్లేష్,యస్ కే మాసం టి అనిల్ కుమార్ పి భాగ్యమ్మ తాంద్ర కళావతి పల్లె మురళి కర్రల శ్రీనివాస్ జబ్బర్ నాయక్ కుసుంబా బాబురావు, పోతుగంటి కాశి వస్కుల సైదుక్క వంగల రాగ సుధా, మా సావిత్రి గ్రేటర్ హైదరాబాద్ నాయకులు కర్ర దానయ్య,ఇ. దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు ఎన్ గణేష్ డి మధుసూదన్ బి విమల దేవనూరు లక్ష్మి, లక్ష్మణ్ మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు దేవనూరి నరసింహ, గుడా లావణ్య ధారా లక్ష్మి జి శివాని సుల్తానా బేగం భూసాని రవి డి చందర్ ఎన్ నాగభూషణం, కొడిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ ఎంపీడీవోగా జ్యోతిలక్ష్మి

కొండాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కొండాపూర్ మండల నూతన ఎంపీడీవోగా జ్యోతిలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోను కొండాపూర్ మండలం ఎంపీపీ మనోజ్ రెడ్డి ఎంపీడీవో ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన నీలం మధు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న నీలం మధు ముదిరాజ్ బుధవారం పిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 15 న కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంధర్భంగా జగ్గారెడ్డి ని ఘనంగా సత్కరించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు ముందు నీలం మధు కాంగ్రెస్ లోకి రావడం పార్టీ కి లాభదాయకమన్నారు. పార్టీ బలోపేతం కోసం కలిసిపనిచేయలని సూచించారు. నీలం మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో అందరితో కలుపుగోలుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.

గీతం స్కాలర్ మాలతికి పీహెచ్‌డీ

పటాన్‌చెరు, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని విసారపు మాలతిని డాక్టరేట్ వరించింది. 'వన్-పాట్ త్రీ-కాంపోనెంట్ సింథటిక్ విధానాల ద్వారా పెరైన్ ఫ్యూజ్డ్ హెటెరోసెక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నారాయణరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం నూతన పెర్టాన్-ఫ్యూజ్డ్ హెటెరోసెక్లిక్ సమ్మేళనాలను సంశ్లేషణ చేయడం,వాటి జీవసంబంధ కార్యకలాపాలను అంచనా వేయడంతో పాటు పరిశోధనలో కనుగొన్న

సంభావ్య అనువర్తనాలను ఎత్తిచూపడమన్నారు.ఒక పాట్ మూడు భాగాల ప్రతిచర్యలను మాలతి అభివృద్ధి చేసి, ఆమోదయోగ్యమైన ప్రతిచర్య విధానాన్ని ప్రతిపాదించినట్టు తెలిపారు.ఈ పరిశోధనా ఫలితాలు లోతైన అవగాహనను కల్పించడమే గాక కొత్త యాంటిపెలైఫ్టిక్ ఔషధాల అభివృద్ధికి పునాదిగా పనిచేస్తాయని డాక్టర్ రెడ్డి వివరించారు.మాలతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డెరైక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు,సిబ్బంది పలువురు అభినందించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతినికేతన్‌లో అక్షరాభ్యాసం

సదాశివపేట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
సదాశివపేటలోని శాంతినికేతన్ విద్యాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం జిల్లా గౌరవ అధ్యక్షులు మాలి పటేల్ ప్రభు ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ మాఘ మాసం పంచమి రోజున సరస్వతి దేవి పుట్టినరోజు కావడం ద్వారా చదువుల తల్లి సరస్వతి ఆశీస్సులు ప్రతి చిన్నారికి ఉండి ఉత్తమ విద్యను అభ్యసించేలా సరస్వతి దేవి ఆశీస్సులు ఉండాలి అంటే వసంత పంచమి రోజు మీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం చాలా సంతోషకరం వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల యందు సరస్వతి దేవి విగ్రహానికి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మనల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న వీర జవాన్లు పుల్వామా దాడిలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పుల్వామా దాడిలో మృతి

చెందిన వీర జవాన్లకు సంతాపం ప్రకటించి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి

పటాన్‌చెరు, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పారిశ్రమిక వాడలోని పాశం మైలారంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో నిన్న రాత్రి సీఎంఎస్, వనమాలి రసాయన పరిశ్రమలలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన బాధితులను పటాన్ చెరు ధ్రువ హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ క్రాంతితో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై కలెక్టర్ క్రాంతి సమర్పించిన నివేదికను ఇప్పటికే సీఎం కు అందజేసినట్లు చెప్పారు. రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. పారిశ్రామిక వాడలో ఒక్క ఆంబులెన్స్ లేకపోవడం బాధాకరమని, సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా ఆంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 53వ బ్రహ్మోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రడ్డి పార్టీ శ్రేణులతో కలిసి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండెలా చూడాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా నగర్ నూతన కార్యవర్గం

అల్వాల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): ఓల్డ్ అల్వాల్‌కు చెందిన సాయిబాబా నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా డి శ్రీధర్ రెడ్డి, అధ్యక్షుడిగా ఐ మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కే సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి సమ్మిరెడ్డి, జెయింట్ సెక్రటరీగా వరుణ్ కుమార్, సత్యనారాయణ, కోశాధికారిగా సుభాష్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనితా రెడ్డి, పద్మా రెడ్డి సలహాదారులుగా రవీందర్ రెడ్డి కార్యనిర్వాహణ సభ్యులుగా సుదర్శన్ రావు, మల్లేశం ,అమరేందర్ రావు, బాల చారి, మల్లేశం, నరసింహ రెడ్డి, జిగ్నేష్ లతా, మాధురి, లతా రెడ్డి, ప్రేమలతా రెడ్డి లను ఎన్నుకున్నారు.

గాయపడిన ఎమ్మెల్యేకు కేటీఆర్ పరామర్శ

అల్వాల్, ఫిబ్రవరి (నినాదం న్యూస్): కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందితను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్. జగదీష్ రెడ్డి నిన్న నల్గొండ సభ అనంతరం తిరుగు ప్రయాణంలో ఎమ్మెల్యే లాస్య నందిత కారుకు ప్రమాదం.. లాస్య నందితకు స్వల్ప గాయాలు కావడంతో పరామర్శించిన ఎమ్మెల్యేలు కేటీఆర్, మర్రి రాజశేఖర్ రెడ్డి.జగదీష్.రెడ్డి. పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ జగన్ దంపతులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 53వ బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జగద్గిరిగుట్ట డివిజన్ కార్పోరేటర్ కొలుకుల జగన్ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవార్ల అలంకరణకు కార్పోరేటర్ కొలుకుల జగన్ 1 .50 కీలోల వెండిని ఆలయ ఈఒ కు విరాళంగా అందజేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సత్యనారాయణ, లక్ష్మీ, కొలుకుల శశికళ జగన్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, జ్యోతి, శివాని, సాయి, కార్తిక్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని 21 డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాములు నాయక్, సేవాలాల్ బంజారా సేవ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈనెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభ్యులు రాంచందర్ నాయక్,రవి నాయక్,గోపాల్ నాయక్,రవి నాయక్,పాండు నాయక్,గోపాల్ నాయక్,ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరకత శ్రీలక్ష్మీ గణపతికి ప్రత్యేకపూజలు

అల్వాల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): అల్వాల్ పట్టణ పరిధి కాలాజిగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం వసంత పంచమి పర్వదిన సందర్భంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు,జ్ఞాన స్వరూపుడు, కుండలినీ శక్తిని జాగృతం చేసి సకల విద్యలను, జ్ఞాపకశక్తిని విద్యార్థులకు ప్రసాదించే మరకత శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారికి 32 ఔషధీకృత ద్రవ్యాదులతో విశేష అభిషేకం జరిపారు. మోదకములు, తామర, మల్లెపూలతో, అష్టవిధ ద్రవ్యములతో, లక్ష్మీగణపతి మూలమంత్ర హవనము, దుర్గా, శ్రీసూక్తపూర్వక మహాలక్ష్మి హోమం నిర్వహించారు. వసంత పంచమి రోజున మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి అభిషేకం హోమాలు చేయించడం ద్వారా విద్యార్థులుకు సరైన విద్యా బుద్ధులు, మంచి నడవడిక, ఉత్తీర్ణతను పొందుతారని ఆలయ నిర్వహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. భక్తులకు సకల దోషాలు నశించి ఆయురారోగ్య, ఐశ్వర్య, ఉద్యోగ, వ్యాపారాభివృద్ధి చేకూరుతాయన్నారు. విద్య, విదేశీయాన, వివాహ అన్యోన్య, దాంపత్యం, వంశాభివృద్ధి కలిగి తరతరాలపాటు సకల శుభాలను పొందుతారని శాస్త్రి వెల్లడించారు. పూజాకార్యక్రమంలో, నిత్య అన్నదానంలో పాల్గొనుటకు 9550317277, 9949060885 ఫోను నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్: నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రున్వాల రమాదేవి పదవి బాధ్యతలు చేపట్టారు. రాబోవు ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎంపీడీవోల బదిలీలో భాగంగా కూసుమంచి ఎంపీడీవోగా పనిచేస్తున్న రున్వాల రమాదేవి ఆళ్లపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తామని, తమ కింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

నూతన తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరణ

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్: ఆళ్లపల్లి మండల నూతన తహసీల్దార్ గా వివి. శకుంతల బాధ్యతలు స్వీకరించారు. రాబోవు ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన తాసిల్దార్ బదిలీలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ లో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న శకుంతల మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ పార్లమెంటు ఎన్నికల్లో విధి నిర్వహణ బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. తాను తహసిల్దారుగా ఉన్నంత కాలం రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాల సహకరిస్తామని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పాలేరు, జనవరి 14(నినాదం న్యూస్): నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత రాత్రి మరణించిన భూక్యా రాములు(మిల్లు రాములు) పార్థివ దేహానికి పూలమాల పూలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి రూ.5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాచేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య పరామర్శించి న నాచేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి వార్డు మెంబర్ సభ్యులు ధరావత్ ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

- సేవాలాల్ జయంతి సందర్భంగా బంజారా ఉద్యోగస్తులకు సెలవు
- సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి
- లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్

కారేపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఎస్టీ (లంబాడ) ఆ కమ్యూనిటీ ప్రభుత్వ ఉద్యోగులకు నేడు ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసింది. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక "లైవ్" ఖమ్మం జిల్లా ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ.. 1739 సంవత్సరం ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘాడ్ లో సేవాలాల్ జన్మించారని బంజారాల విశ్వాసం అని అన్నారు. తన బోధనలు, కీర్తనలతో లంబాడీలు ఎంతో గౌరవించబడ్డారని పలువురు బంజారా మేధావులు తెలియపరుస్తూ ఉంటారని తెలిపారు. అదేవిధంగా లంబాడీ ల అణిచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం 18వ శతాబ్దంలో జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన సేవలాల్ మహారాజ్ ను తమ ఆరాధ్య దైవంగా బంజారాలు కొలుస్తూ ఉంటారని తెలియపరుస్తూ.. నేడు సేవాలాల్ జయంతిని ప్రతి తండాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

కారేపల్లి ఎంపీడీవోగా సురేందర్

కారేపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): కారేపల్లి ఎంపీడీవో జి.సురేందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలంలో విధులు నిర్వహించి బదలీపై కారేపల్లి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు .కారేపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాగా రెండు సంవత్సరాలుగా కారేపల్లి మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన ఎం.చంద్రశేఖర్ దుమ్ముగూడెం బదిలీ అయ్యారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): రంగారెడ్డి జిల్లా,తలకొండపల్లి మండలం, దేవునిపడకల్ గ్రామంలో గౌరవ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధుల నుండి 10 లక్షల రూపాయలను గ్రామంలో సీసీ రోడ్లు కోసం మంజూరు చేయడంతో ఈ రోజు గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది. గ్రామ అభివృధికోసం సహకరించిన గౌరవ ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి, పడాకల్ ఎంపీటీసీ రమేష్, నాయకులు జగ్గారెడ్డి భిక్షపతి, శంకర్ కృష్ణయ్య మల్లేష్ ఫాండు నవీన్ రమేష్, సత్యం, శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

విభూది బుధవారం ఉపవాస దీక్ష పూజలు ప్రారంభం

- ఆర్.సి.యం విచారణ గురువులు ఫాదర్ యాకోబు

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్: రోమన్ కతోలిక కమిషన్ వరంగల్ జిల్లా పీఠాధిపతులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అపోస్తోలిక పాలనాధికారి ఘనమైన ఉడుముల బాల బిషప్ డిడి ఆదేశాల మేరకు, ఖమ్మం కరుణగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్లు రెవరెండ్ ఫాదర్స్ మాత్యూ వరప్రసాద రాజు, నవీన్ సూచనల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ మాదాను రాజు పిలుపుమేరకు అన్ని గ్రామాల్లోని కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవాల వాల్ పోస్టర్లను అంటిస్తూ, క్రైస్తవ ప్రజలకు అవగాహన కల్పించి, మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే దిశగా యానిమేటర్స్ కోఆర్డినేటర్ శౌరి, ఉపదేశుల సంయుక్తంగా పనిచేయాలని ఆళ్లపల్లి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉపదేశల సమావేశాన్ని జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఫాదర్ యాకోబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 14న విభూది బుధవారం తపస్సు కాలపు పూజలు ప్రారంభం అవుతాయని, అన్ని చర్చిల్లోని జరిగే ప్రతి పూజా కార్యక్రమాల్లో క్రైస్తవ భక్తులందరూ, విశ్వాసులు ఆధ్యాత్మికంగా సిద్ధపడి ప్రార్థనలో పాల్గొనాలని, బుధవారం నుండి 40 రోజులుగా క్రైస్తవ భక్తులు, విశ్వాసులు, భక్తిశ్రద్ధలతో శ్రమల రోజులను ఆధ్యాత్మికంగా పాల్గొంటూ, పుణ్య, ఆధ్యాత్మిక, దానధర్మాలను పేదలకు, అభాగ్యులకు, దిక్కులేని అనాదులకు వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు, నిరుపేదలకు ఆర్థిక సహాయ సహకారాలను, అందించాలని, క్రైస్తవ విశ్వాస సాంగ్యాలను పాటించాలని, ప్రతి బుధవారం, శుక్రవారం రోజుల్లో పరిశుద్ధ స్లీవ మార్గాన్ని నిర్వహించాలని, ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు ఖమ్మంలోని కేథడ్రల్ చర్చిలో కరుణగిరి మహోత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని, మార్చి 28న పవిత్ర గురువారం సత్ప్రసాద స్థాపన, గురువుల ఎన్నిక, మార్చి 29న పవిత్ర శుక్రవారం బహిరంగ స్లివమార్గం (గుడ్ ఫ్రైడే)ను, మార్చి 31న పునరుత్థాన పండుగ (ఈస్టర్) కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో ప్రతి కుటుంబం ప్రార్థన సహవాసంతో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దీనసేవ సభ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, స్వర్ణ, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశులు నాగేష్, అంతోని, ఇనుముల రాములు, కిరణ్, ఇందు కుమార్, సంఘ నాయకులు రాంబాబు రామ్మూర్తి మద్దెల నవీన్, రాజీ, మంగ, లక్ష్మి, జయమ్మ, సులోచన, రుక్మిణి, లలిత రమణ తదితరులు పాల్గొన్నారు.

తిర్లాపురంలో హెల్త్ క్యాంప్

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 నినాదం న్యూస్: ఆళ్లపల్లి మండల పరిధిలోని అనంతోగు పంచాయతీలో గల తిర్లాపురం గ్రామంలోని మొబైల్ టీం ప్రభుత్వ వైద్యులు కార్తీక్ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో మహిళలు గర్భిణీలు బాలింతలు రైతులు ప్రజలు ఎండల తీవ్రతకు గురి కావద్దని రక్షణ కవచంగా కాటన్ దుస్తులు ధరిస్తూ చల్లని ప్రదేశాల్లో ఉండాలని గొడుగులను వాడాలని మంచినీటిని వెంటనే ఉంచుకోవాలని వడదెబ్బలకు గురి కాకుండా తగు జాగ్రత్తలను సూచనలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు వేసవిలో చిన్నారి పిల్లలను ఉదయం 10 గంటల వరకు నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్ళనీయకూడదని వ్యవసాయ కూలీలు రైతులు గ్రామీణ ఉపాధి కూలీలు ఎండల్లో అధికంగా పని చేయకూడదని వారు సూచించారు ఏది ఏమైనప్పటికీ గ్రామంలోని ఎవరైనా అనారోగ్యంగా ఉంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలను సేవలను పొందుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సరిత,ఆశావర్కర్ కావేరి మహిళలు పాయం వీరమ్మ,ఈసం బుచ్చమ్మ,కుమారి, బాయమ్మ, భాగ్యలక్ష్మి ఉషారాణి ఆదమ్మ వెంకటలక్ష్మి సౌజన్య, పుసం లక్ష్మి,జోగా లక్ష్మి,పాయం యార్రమ్మ, పుసం రజిత,వజ్జ మమత, గ్రామస్తులు పాయం సూరయ్య, పుసం సూరయ్య,సమ్మయ్య, నాగేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
మహేశ్వరం మండల మంకాల పారిశ్రామిక ప్రాంతంలో అఖిలభారత సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 16న ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు బి దత్తు నాయక్ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటన పోనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత స్థాయిలో నిర్మించాయి. మహేశ్వరం గ్రామీణ ప్రాంతం పారిశ్రామిక ప్రాంతాలలో ఫిబ్రవరి 16న భారత్ బంద్ జయప్రదం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె - గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చాయి. అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగా కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది, అత్యధిన్ అయగ, విశ్వగురు ఆత్మ నిర్భర భారత, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గనిష్ట స్థాయికి చేరింది శ్రామికుల కనీస వేతనాలు 20% తగ్గినాయి ప్రపంచంలోని 120 దేశాలలో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉంది. కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి యాజమాన్యులకు ఊడిగం చేసింది. రైతాంగ సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదు, రైతుల కనీస మద్దతు ద్వారా కూడా ఇవ్వలేదు అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న కార్మిక గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి మండల అధ్యక్షుడు పి దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్ జనరల్ సెక్రెటరీ యాదగిరి, బ్రహ్మచారి భారతీ కల్పనా నరసింహ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల మీద ఉక్కుపాదం మోపుతాం

- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- మహిళా సంరక్షణ మరియు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్)
రాచకొండ కమిషనరేట్ నూతన కమిషనర్ గా నియమితులైన తరుణ్ జోషి ఐపీఎస్ బుధవారం నేరేడ్ మెట్ సీపీ ఆఫీస్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా, ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన నేరనిరూపణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో రాచకొండ అదనపు కమిషనర్ గా పని చేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య కారు డ్రైవింగ్ సీఐ ప్రాణాన్ని బలికొంది

మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) ఎల్బీనగర్ లో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.రంగారెడ్డి కోర్టు సమీపంలో కార్ యూటర్న్ చేస్తు రాంగ్ రూట్ లో వెళ్లగా ఒక్కసారి గా కారును బైక్ ఢీ కొట్టింది.బైక్ పై ఉన్న ఒక్కరు మృతి చెందాగా మరొకరికి ఒక్కరికి గాయాలయ్యాయి.మృతి చెందిన వ్యక్తి చార్మినార్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సీఐ సాదిక్ అలీగా, గాయలైన వ్యక్తి నారాయణ గూడా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్నా ఎస్.ఐ కాజా వల్లి మోహినుదిన్ గా పోలీసులు గుర్తించారు.సీఐ సాదిక్ అలీ,ఎస్.ఐ కాజా వల్లి మోహినుదిన్ మలక్ పేట్ లోని ప్రభుత్వ కోటర్స్ లో ఉంటున్నారు.ఎల్బీనగర్ లో ఓ ఫంక్షన్ కి వెళ్లి మలక్ పేట్ లోని కోటర్స్ కి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే కారు ను నడుపుతున్న వ్యక్తి కారును వదిలేసి పరారయ్యాడు.సీఐ సాధిక్ అలీ కి రెండు రోజుల క్రితం మెదక్ కు ట్రాన్స్ఫర్ అయినట్టు సమాచారం.

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గ మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 12వ డివిజన్ చింతలకుంట కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ పాల్గొనడం జరిగింది వారి చేతుల మీదుగా చిన్నపిల్లలకు పలక బలపం ఇచ్చి వారికి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. పిల్లలకి విద్యా చాలా ముఖ్యమైనది వారి భవిష్యత్తుకు పునాది చక్కని విద్య అని తెలుపడం జరిగింది అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేయడం జరిగింది తరువాత మన లేలిన్ నగర్ లోని పిహెచ్ సి సెంటర్ ద్వారా 9 నెలల నుండి 5 సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు ఏ విటమిన్ ద్రావణం చుక్కలు 12వ డివిజన్లో ఉన్నటువంటి పిల్లలకందరికీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి,ఆయా మంజుల,ఆశ వర్కర్లు, సునీత, వసంత, లక్ష్మి, రాణి, మరియు కాలనీవాసులు వెంకటేష్ గార్లు పాల్గొన్నారు.

స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మహేశ్వరం ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ఆహ్వానం పత్రిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు అందజేశారు. కడ్తాల గ్రామంలో ఈ నెల 20 నుండి 26వ తేదీ వరకు జరుగు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు కి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ తిరునగరి వేణుగోపాల్ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ...

పరకాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
నడికూడ మండలం నర్సక్క పల్లె గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం నర్సక్క పల్లె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ,ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు,రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేశ్,రైతు కమిటీ రాష్ట్ర చైర్మన్ మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ రాష్ట్ర చైర్మన్ సోమిడి అంజన్ రావు లు హాజరై సంయుక్తంగా విగ్రహ ఆవిష్కరణ చేసారు.అనంతరం నాగూర్ల శంకర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆదర్శ పురుషుడని,ఆయన స్ఫూర్తి తో సమాజం ముందుకు పోవాలన్నారు. వందల సంవత్సరాలు గడిచినా సమాజం మరిచి పోలేని మహనీయుడు శివాజీ మహారాజ్ కాబట్టి ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను నెరవేర్చడానికి పనిచేయాలని పిలుపనిచ్చారు. ఓబీసీ కోసం ఇటీవల తలపెట్టిన సమావేశం విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో ఓబీసీ సర్టిఫికెట్ అందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప ఆదర్శాలు కలిగిన నాయకుడని, నేడు సమాజంలో వెనుకబడిన తరగతుల వారు,బడుగు బలహీన వర్గాలు చత్రపతి శివాజీ విగ్రహాలను వాడవాడలా ఏర్పాటు చేసి చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలను భావితరాలకు అందించడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు.నేటి పాలకులు చత్రపతి శివాజీ మహారాజ్ పరిపాలనను ఆదర్శంగా తీసుకొని ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. శివాజీ మహారాజ్ రైతు పక్షపాతి అని, శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరుగిందన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం నుండి నేటి యువత ధైర్యం నాయకత్వ లక్షణాలు వ్యూహాత్మక ఆలోచన స్త్రీల పట్ల గౌరవం సమిష్టి కృషి,వినయం, పరిస్థితులకు అనుగుణంగా మారడం, తన పుట్టిన నేలను తోటి వారిని ప్రేమించడం, వంటి లక్షణాలు అలవరుచు కోవాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ ఆరె కులం చత్రపతి శివాజీ స్ఫూర్తి తో సమస్యల సాధనకు పోరాటం చేయాలన్నారు.ఆరె కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా ఎదగాలన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర రైతు కమిటీ చైర్మన్ మోర్తల చందర్ రావు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నర్సక్క పల్లిలో ఏర్పాటు చేసుకొని ఆవిష్కరించుకోవడం సంతోషమన్నారు.నేటి యువత చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని, స్త్రీల పట్ల గౌరవ భావంతో ఉండాలన్నారు. ఆర్ఎస్ సంక్షేమ సంఘం ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు మాట్లాడుతూ గతంలో పోరాటాల ద్వారా ఆరె కులస్తుల హక్కులు సాధించుకున్నామని,శివాజీ వారసులుగా ముందు ముందు ఐక్యతతో మరిన్ని పోరాటాలు చేసి ఆరె కుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు. అనంతరం పరకాల తాలూకా మొదటి సత్యాగ్రహి స్వాతంత్ర సమరయోధుడు సురావు చందర్రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ,ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు,ఉపాధ్యక్షులు కొల్లూరి కండే రావు,ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి,ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు, గ్రామ అధ్యక్షుడు నాగుర్ల సంతోష్, ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు,ఆరె కుల మహిళలు,కుల బంధువులు,స్థానిక జడ్పీటిసి దీప దేవేందర్, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ సాంబశివరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రేవతి

- అభినందనలు తెలియజేసిన ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్

డోర్నకల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
మరిపెడ మండలం నూతన ఎంపీడీవోగా రేవతి బాధ్యతలు స్వీకరించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రఘు,నరేష్,కార్యాలయ సూపరింటెండెంట్ శేషాశయనం,ఎంపీవో పూర్ణచందర్ రెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

వీఎస్ఆర్ హోటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

పరకాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
పరకాల పట్టణ కేంద్రంలోని హనుమకొండ రోడ్ సాయిబాబా టెంపుల్ ఎదురుగా కర్రే రాజు వి ఎస్ ఆర్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం హోటల్ యజమాని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, భీముని నాగిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ గొర్రె స్రవంతి రాజు, 18వ కౌన్సిలర్ ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు పిలుపు

కేసముద్రం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలనకు నిరసనగా ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వార పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకురాగా రైతుల అలుపెరుగని పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని తెలిపారు. ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న 47 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల హక్కుల కాలరాయడానికి ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పాలనలో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పరకాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకొని ఆర్థికంగా ఆదుకుంటూ అండగా ఉంటానని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకుడు డీజే పవన్ తమ్ముడు ఇమ్మడి తరుణ్ వారం రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయము తెలుసుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతిని కుటుంబ సభ్యుల పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మీ కుటుంబానికి నేను..కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అల్లం బాలకిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఎవరు అధైర్య పడవద్దని.. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య,మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,గ్రామ అధ్యక్షులు ముద్దం కృష్ణ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్,మాదాసి రాంబాబు,అనిల్,మర్రి చేరాలు,యూత్ నాయకులు ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ డీఎస్పీగా శ్రీధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ...

కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కోదాడ డిఎస్పీగా నల్గొండ నుంచి బదిలీపై వచ్చిన మామిళ్ళ. శ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి. విష్ణు బోట్ల హరిప్రసాద్ శర్మ వేద పండితులతో కలిసి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారి కార్యాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం కోదాడ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, బొకేలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతి, భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

సిటీ టాలెంట్ విద్యార్థుల ప్రతిభ

- ఏఎస్‌రావు అవార్డ్ కౌన్సిల్ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు
- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ రెండవ స్థాయి పరీక్షలో సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రతిభ కనబరిచారు. పదవ తరగతి చెందిన ఆర్.సాత్విక్ రాష్ట్రస్థాయిలో 8 ,కే. హరిణి 15 వ ర్యాంకులు సాధించారు. అదేవిధంగా 9వ తరగతి నుండి బి .ప్రణవి ,9 ఎస్.సాయి గోకుల్ 16 , ఎస్.సాయి సృజన్ 19, జి.శ్రీజ 20, ఆర్.నంద కిషోర్ 22 వై. ప్రజ్ఞా రెడ్డి 32 రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..... విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. సమయపాలన, క్రమశిక్షణ రెండు విద్యార్థులకు అవసరమని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

మునగాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని రైతు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.బుధవారం మునగాల మండల కేంద్రంలో రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మత్తతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిందన్నారు . చారిత్రాత్మకమైన రైతన్నల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. కానీ వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% శాతం కలిపి మద్దతు గ్యారెంటీ చేసే చట్టాన్ని చేయాలని,పేద మధ్య తరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్ల పైబడిన వారందరికీ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000/- ఇవ్వాలని పెన్షన్ రూ. 10000 /-లు అందరికీ చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200కు పెంచాలని, రోజుకు రూ. 800/- కనీస వేతనం ఇవ్వాలి పెండింగ్ లో ఉన్న అన్ని వేతనాలు చెల్లించి జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేసి, ధరల పెరుగుదలను అరికట్టి ఆహార నిత్యవసరాలవస్తు జిఎస్టిని ఉపసంహరించాలని,పెట్రోల్ డీజిల్ ,కిరోసిన్ వంటగ్యాసులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాలు తగ్గించాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులు అందించే ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, మండవ వెంకటాద్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పనిచేస్తు మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీనిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు.అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బుధవారం అన్నేపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవేందర్ నాయక్

చింతపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
మండలంలోని ఘాంసిరాం తండాకు చెందిన రమావత్ భాస్కర్, చిట్టీల కుమార్తె ధనలక్ష్మి, కుమార్ నాయక్ ల వివాహ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయనతో పాటు మాజీ సర్పంచ్ హరి నాయక్, వార్డు సభ్యులు రమావత్ నగేష్, అనిల్ నాయక్, కొర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశంకు అభినందనల వెల్లువ



కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశంకు కానిస్టేబుల్ కుర్రి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేకంగా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు అనే ఆయుధంగా ఉపయోగించి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి, కోదాడలో ఏఎస్ఐ గా బాధ్యతలు కొనసాగిస్తున్న తరుణంలోనే ట్రాఫిక్ ఎస్ఐ ప్రమోషన్ చేయడం చాలా అభినందనీయమని అన్నారు.

బాబా ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

చింతపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కొలువుదీరిన శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి వసంత పంచమి సందర్భంగా బుధవారం ఘనంగా అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ చిన్నారుల చేత అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ,ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ,కోశాధికారి కృష్ణయ్య ,కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

27న ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన కమిటీని ఎన్ను కుంటామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ తెలిపారు. బుధవారం నియోజకవర్గ ఇన్చార్జి పల్లెటి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... కేసీఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సంక్షేమ పథకాల అమలులో విఫలమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మరియు సంక్షేమ పథకాలు మాదిగలకు అదేవిధంగా దృష్టి సారించారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానయ్య, వల్దాస్ మహేందర్, రాజేష్, మురళి, భరత్, చిరంజీవి, పవన్ పాల్గొన్నారు.

డాక్టర్ ఏ.యస్.రావు పరీక్షలో జయ ప్రభంజనం...

కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

ఐఐటి ఫౌడేషన్‌కు కోలమానంగా పరిగణించబడుతున్న డా,, ఎ.యస్.రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 33 వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటి లెవల్లో కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఆరుగురు రెండవ లెవల్ కు అర్హత సాధించడంతోపాటు, జనవరి 28 న జరిగిన రెండవ లెవల్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో ఇద్దరు విద్యార్థులు సి. హెచ్. అక్షయ్ ఆల్ ఇండియా 14 వ ర్యాంకు, పి. అక్షర మైత్రేయి ఆల్ ఇండియా 31 వ ర్యాంకులు సాధించినట్లు జయ ఫౌండేషన్ కరస్పాండెంట్ వేణు గోపాల్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా తమ విద్యార్థులు భవిష్యత్తులో ప్రతిష్ఠాత్మక ఐఐటి లలో కూడా ప్రవేశాలు సాధించగలరని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జేఈఈ 2024 ఫలితాల్లో జాగృతి విద్యార్థులు జయ కేతనం

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

జేఈఈ 2024 ఫలితాల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ కార్పొరేట్ స్థాయి ఫలితాలకు దీటుగా జాగృతి విద్యార్థులు వనపర్తి జిల్లాలోనే మొదటి స్థాయిలో నిలిచి ప్రభంజనం సృష్టించారు కె స్నేహిత 89.08 అన్యాస 84.37 శ్వేత 83.56 జి కావ్య 80.37 పర్సెంటేజీలతో పాటు 15 మంది విద్యార్థులు ఐఐటి టీలో అర్హత సాధించడం జరిగిందని అని తెలుపుటకు ఎంతో సంతోషిస్తున్నామని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమారు తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండానే రెండు సంవత్సరాల పాటు క్లాస్ రూమ్ ప్రోగ్రాం తోనే ఈ ఫలితాలు సాధించడం జరిగిందని మొత్తం 25 మంది విద్యార్థులను జేఈఈ మెయిన్స్ 2024 పరీక్ష రాయగా 19 మంది విద్యార్థుల్లో ఐఐటి 2024 అర్హత సాధించారని ఈ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా మా కళాశాలలో జేఈఈ నీట్ ఎంసెట్ బ్యాచుల్లో కార్పొరేట్ ప్రోగ్రాం మెటీరియల్ తో 25 సంవత్సరాల అనుభవం గల అధ్యాపకుల తోనే ప్రత్యేకమైన కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు కావున తల్లిదండ్రులు విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ యాజమాన్య సభ్యులు అంబటి వినోద్ కుమార్ శ్యాం కుమార్ సత్యనారాయణ భాస్కర్ అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు

అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్

- డీఆర్డీఏ పీడీగా బాధ్యతలు చేపట్టిన సాయాగౌడ్

నిజామాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) అంకిత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా కొనసాగిన చిత్రామిశ్రా ను ఏటూరునాగారం ఐటీడీఏ పీ.ఓ గా బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో అక్కడ పనిచేసిన 2019 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారి అంకిత్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీ.ఆర్.డీ.ఏ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా డీ.సాయాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీ.ఆర్.డీ.ఏ అధికారులు, సిబ్బంది పీ.డీకి స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా పీ.డీ గా కొనసాగిన చందర్ రాథోడ్ బదిలీ కాగా, ఆయన స్థానంలో సాయాగౌడ్ కు ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది.

గత ప్రభుత్వం మైనార్టీలకు చేసిందేమిలేదు

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చేసిందేమిలేదని జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీ సంక్షేమం కేటాయింపులపై మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మైనార్టీసెల్ అసెంబ్లీ అధ్యక్షులు ఫకృద్దీన్ ఖురేషి, పట్టణ అధ్యక్షులు గులాం జహీర్, నాయకులు షాబద్దీన్, పీర్ సాధిక్, ఫహిం, బాష పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలి

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు వై .వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్టఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి నాయక్, అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వచ్చే 45 రోజుల పాటు సెల్ ఫోన్ లు పక్కన పెట్టీ చదవాలని, కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి లో వచ్చే మార్కులు ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి,తాము ఎంపిక చేసిన కెరీర్ కు ఉపయోగ పడుతుందని తెలిపారు. విద్యార్థి ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి పట్టుదల ఎంతో అవసరమని చదువుకు మించిన గొప్ప ఆస్తి లేదని కాబట్టి ప్రతి విద్యార్థి చదువులో సత్తా చాటి మిడ్జిల్ మండలంలో వందకు వందశాతం ఉత్తీర్ణతస్థాయి సాధించాలని వారు తెలిపారు పిల్లలు బాగా చదివి వారి కన్నా తల్లిదండ్రులకు వారు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని మిడ్జిల్ మండలంలో విద్యలో దిక్సూచిగా నిలవాలని వారు సూచించారు .మనం చేసే పని ఇష్టం తో చేస్తే మంచి అవకాశాలతో మందుకు వెళతారని అన్నారు. సబ్జెక్ట్ ఫోరం ప్రతినిధులు తయారు చేసిన బిట్ బ్యాంక్ ను ఆవిష్కరించి నట్లు తెలిపారు.రోజు ఉదయం 5 గంటలకు పరీక్షల కు సన్నద్ధం చేసేందుకు ఎలా చదువుతున్నారు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు మేకప్ కాల్ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మోడల్ పరీక్షలు రాసి వెనుక బడిన సబ్జెక్ట్ లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. పదో తరగతిలో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఇటువంటి కార్యక్రమము నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరినీ అభినందించారు . జిల్లా విద్యశాఖదికారి రవీందర్ మాట్లాడుతూ పదవ విద్యార్థులు ఈ నెల రోజుల విద్యా దీక్ష పూనాలని ఈ ,దీక్షలు ద్వారా వంద శాతం పలితాలు ఉండాలని వారుతెలిపారు పరీక్షలను భయభ్రాంతులకు గురి కావద్దు అని మంచిగా చదివి మంచిగా పరీక్షలు వ్రాయాలని వారు తెలిపారు , జాతీయ స్థాయి వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణు కళ్యాణ్ మాట్లాడుతూ పదోవ తరగతి విద్యార్థులు వారి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని చదవాలి అని సూచించారు, విధ్యార్థులు ఉన్న సమస్యల చాలా చిన్నవి వాటిని తీసి వే, మీ దృష్టిని విధ్యపైనే కేంద్రీకరించాలనీ , విద్య లేకపోతే భవిష్యత్ శూన్యం అని తెలిపారు పిల్లలు ఎదుగులలో తల్లితండ్రుల గొప్పతనం గురించి విశదీకరించాడు . విద్యార్థి విద్యల్లో ఎంత ఎదుగుతుంటే సంతోషించే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే కాబట్టి ఉపాధ్యాయులను విద్యార్థులు జీవిత కాలం గుర్తుంచుకోవాలని వారు సూచించారు అందరితో కలిసి మెలసి ఉండాలనీ స్నేహితులు తమ మైత్రి చిరకాలం కొనసాగించాలని తెలిపారు, విధ్యారిని విధ్యార్థులు తమ వయసుకు మించిన పనులు చేస్తూ జీవితంలో నవ్వుల పాలు కావద్దు అని మీరు కష్టపడి చదివి ప్రతీ ఒక్కరూ

ఉత్తీర్ణత సాధించాలని లంచ్ కోసం కాకుండా లైఫ్ కోసం పని చేయాలనీ వారు తెలిపారు ఈ కార్యక్రమం తరువాత మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లోదుంకుడు శ్రీనివాస్,ఎం.పి.టి.సి.మహ్మద్ గౌస్,తహశీల్దార్ రాజు నాయక్,ఎం.ఈ.ఓ మంజల దేవి, ఎస్ఐ ఆనంద్, శివకంత్ సంపత్ కుమార్, చేయూత ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి ఎం. రాఘవేందర్, ముఖ్య సలహాదారుడు మృత్యుంజయ్ కుమార్ ప్రచార కార్యదర్శి బి శ్రీనివాస్, సభ్యులు బీమ్రజ్, పాషా, జోసఫ్, వసంతకుమార్, రాజా రెడ్డి, ఎం.అశోక్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెంకటయ్య సరస్వతి, బల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ నిర్మాణం

- ఇదేమిటని ప్రశ్నిస్తే, ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్న గ్రామ ప్రత్యేక అధికారి
- ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి
- శాంతినగర్ గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి

కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రైనేజీ నిర్మాణం జరపకుండా నిబంధనలకు విరుద్ధంగా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలోని ఒకటవ వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నారని, గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయనా విలేకరులతో మాట్లాడుతూ.... అధికార పార్టీ వారు ఆక్రమించిన స్థలాలను వదిలేసి, డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంపై ప్రశ్నించినందుకు, సదరు ప్రత్యేక అధికారి ఎమ్మార్వో రవికుమార్ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధిని అనే గౌరవం లేకుండా నాపై,స్థానిక మాజీ వార్డు మెంబర్లు పై మిమ్మల్ని ఇక్కడికి ఎవరు రమ్మన్నారు అంటూ ఇష్టం వచ్చినట్లుగా, ప్రజల ముందు అఘోరవపరిచే విధంగా మాట్లాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద (ఎంజిఎన్ఆర్ఈజిఏ) నుండి వచ్చిన పనులను , గ్రామంలోని అధికార పార్టీ నాయకుడు నిధులు తామే తీసుకువచ్చామంటూ, మా నాయకులు మాకు ఇచ్చారంటూ, సదరు కాంట్రాక్టర్‌ను బెదిరించి పనులు

చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి హద్దుల వెంబడి శాశ్వత డ్రైనేజీ కాలువ నిర్మాణం జరపాలని వారు కోరారు. ఇదే విషయం స్థానిక ఎమ్మార్వో రవికుమార్ ను వివరణ అడగగా.. మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి నాకు ఫోన్ చేయగా. గ్రామంలో అక్రమ నిర్మాణం చేస్తున్నారని తెలుపగా . నేను వెంటనే స్పందించి., వెళ్లి గ్రామంలో పరిశీలన చేసి, అక్కడి పొలం రైతులతో మిగిలిన గ్రామస్తులతో మాట్లాడడం జరిగింది. ఇంతకుముందే గ్రామంలో డెంగ్యూ కేసు వచ్చినందున., పారిశుధ్యంలో భాగంగా వెంటనే మురికి కాలువను తీయించడం జరిగింది. కొత్తగా నిర్మించే డ్రైనేజీకి సంబంధించి సర్వేయర్ కు తెలియజేయడం జరిగింది. అంతేగాని ఎక్కడ మాజీ ప్రజాప్రతినిధులను అగౌరవపరిచినట్లు మాట్లాడలేదు.

అంగన్‌వాడీ కేంద్రంలో విటమిన్ ఏ పంపిణీ

ఆర్మూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

ఆర్మూర్, ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామం లోని గ్రామ పంచాయతీ వద్ద ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రం లో పిల్లాలకు,ఆరోగ్యరక్షణ కోసం విటమిన్ ఏ,మందువేసారు.పిల్లలకుఇది ఎంతో ఉపయోగంకరంగాఆరోగ్య కరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని తల్లిదండ్రులుపిల్లలకు వేయించి వారి ఆరోగ్యం పై శ్రద్దవహించాలిఅని ఏఎన్ఎమ్,విజయ, అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కేంద్రం నిర్వాహకురాలు గోలి.కరుణజ్యోతి,ఆశ వర్కర్లు.ఆయమ్మ గంగు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ లక్ష్యం..

కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

జర్నలిస్టులకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని షాదిఖానాలో ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గం యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు మరణిస్తే రూ. 15,000 వేలు, అలాగే బార్య పిల్లలు అనారోగ్య గురి అయితే.. వారికి రూ10,000 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ జర్నలిస్టు రాంబాబు , ప్రెస్ క్లబ్ జిల్లా నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్ కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడుమర్తి గాంధీ, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కోశాధికారి చీమచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి శ్రీహరి, మహమ్మద్ వాసు,దినేష్,సునీల్,నజీర్,హరీష్, అశోక్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధానపాత్ర

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం.సునీతారావు

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధాన పాత్ర అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం.సునీతారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల, బ్లాక్, బూత్, గ్రామస్థాయిల్లో మహిళా కాంగ్రెస్ ను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12కిపైగా పార్లమెంట్ స్థానాలను గెలుపే లక్ష్యంగా పార్లమెంటరీస్థాయి మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఓటు బ్యాంక్ కీలకమైనదని, మహిళలతోనే విజయం సాధ్యమైందన్నారు. నామినెటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్ కు 33 శాతం ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాకు గోషామహాల్ టికెట్ ఇచ్చి నిలబడడానికి అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేక ప్రచారానికి మహిళా కాంగ్రెస్ అడ్డుకట్టవేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పథకాలను అమలుచేసినట్లు తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆరోపించారు. ప్రతి వ్యక్తిపై లక్షన్నర అప్పు పెట్టారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా దక్కవన్నారు. జిల్లాల వారీగా అర్హులైన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు నామినెటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని అధిష్టానంతో మాట్లాడడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, వివిధ అసెంబ్లీ, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మహబూబ్నగర్ పార్లమెంటరీ మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షురాలు వసంత అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మహిళా కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేసి, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు.

ఫైర్‌మెన్ నవీన్‌కుమార్ అరుదైన రికార్డు

- శౌర్య సేవా పతకంతో ప్రత్యేక గుర్తింపు
- ఇద్దరు మహిళల ప్రాణాలను కాపాడి ఉన్నతాధికారుల నుంచి ప్రశంశలు
- మిస్టర్ తెలంగాణ బాడిబిల్డర్‌గా గెలుపొందడమే లక్ష్యం

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)

అగ్నిమాపక శాఖలో ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్న పాలమూరు పట్టణవాసి చెన్నారం నవీన్‌కుమార్ పోలిస్ శాఖ అత్యున్నత సేవా పురస్కారమైన శౌర్య సేవా పతకాన్ని పొంది అరుదైన రికార్డును సాధించారు. ఫైర్ డిపార్టుమెంట్ ఏర్పాడినప్పటి నుంచి నేటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పథకాన్ని పొందిన మొదటి వ్యక్తిగా ఆయన రికార్డుకెక్కారు.జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని ఫైర్ స్టేషన్‌లో ఫైర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న నవీన్‌కుమార్ గతేడాది వచ్చిన వరద ముంపులో చిక్కుకున్న ఇద్దరు మహిళలను తన ప్రాణాలకు తెగించి కాపాడడంతో ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శౌర్య సేవా పథకం అవార్డును అందజేసింది. వివరాల్లోకి వెళ్లితే పాలమూరు పట్టణంలోని బండ్లగేరికి చెందిన నవీన్‌కుమార్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి . అతని తల్లిదండ్రులు చెన్నారం నర్సిములు,అమ్రుత కూలీ పనులు చేస్తు జీవనం సాగించేవారు. 2014లో తన తండ్రి చనిపోగా,2020లో ఆయన

తల్లి మరణించింది. ఆయనకు ఇద్దరు అక్కలు ఉండగా వివాహం జరిగింది. అలాగే ఆయన ఒక్క అన్న ఉన్నారు. తన సొంత తెలివితేటలతో 2016లో ఫైర్ డిపార్టుమెంట్‌లో ఫైర్‌మెన్‌గా ఆయన ఉద్యోగం పొందారు.

ఇద్దరు మహిళల ప్రాణాలను కాపాడిన పోరాట యోదుడు

గతేడాది సెప్టెంబర్ నెల 11వ తేదిన కురిసిన అత్యధిక వర్షపాతంతో దుందుబివాగు పొంగిపొర్లింది. కాగా వ్యవసాయ పనులకు వెళ్లిన మిడ్జిల్ మండల పరిధిలోని చిల్వేర్ గ్రామానికి చెందిన మహిళలలు చాకలినీలమ్మ,చాకలి సుగుణమ్మ దుందుబి వాగుకు వచ్చిన వరదల్లో చిక్కుకున్నారు. రెవెన్యూ అధికారులు వరదపై సమాచారం ఇవ్వడంతో ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు,సిబ్బంది సంఘటన స్థలానికి

చేరుకున్నారు. ఆ శాఖ డివిజనల్ ఫైర్ ఆఫీసర్ కిషోర్‌కుమార్ సూచనతో ఫైర్‌మెన్ నవీన్‌కుమార్ వరద ప్రవాహానికి ఎదురువెళ్లి తన ప్రాణాలను సహితం లెక్కచేయ్యకుండా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఆ మహిళలలను వరద ముంపు నుంచి బయటకు తెచ్చి వారి ప్రాణాలను కాపాడిన పోరాటయోదుడిగా గుర్తింపు పొందారు.

ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

చిన్నప్పటి నుంచి జీమ్‌కు వెళ్లడం, ఫౌష్టికాహారాన్ని నిత్యం తీసుకుంటూ బాడిబిల్డర్‌గా నవీన్‌కుమార్ రానిస్తు వస్తున్నారు. కాగా మిస్టర్ తెలంగాణ బాడి బిల్డర్‌గా గెలుపొందడమే తన లక్ష్యమని అందుకు నేటికి కష్టపడుతు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్ రావు

- సమ్మక్క సారలమ్మ ఏర్పాట్లు పై అధికారులకు ఆదేశాలు జారీ

కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
వనదేవతల జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపు నిచ్చారు. కరీంనగర్ లోని 18,19 డివిజన్ పరిదిలోని రేకుర్తిలో గల సమ్మక్క సారలమ్మ ప్రదేశాన్ని బుధవారం రోజు స్థానిక కార్పోరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్ లతో కలిసి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. మొదటగా సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సమ్మక్క సారలమ్మ జాతర కోసం నగరపాలక సంస్థ ద్వారా చేసే ఏర్పాట్లను పరిశీలించారు. పిబ్రవరి 20 నుండి 24 వరకు ఘనంగా జరిగే వనదేవతల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేసే ఏర్పాట్ల పై నగరపాలక సంస్థ మరియు ఎండో మెంట్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సలహాలు, సూచనలు చేస్తూ,ఆదేశాలు జారీ చేశారు. నగరపాలక సంస్థ ద్వారా 95 లక్షల నిధులు కేటాయించి ఏర్పాట్లు ఘనంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,నగరపాలక సంస్థ పరిదిలో రేకుర్తిలో ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర కు గతం కంటే ఘనంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. వనదేవతల జాతరకు గతం కంటే అధికంగా దాదాపు 5 లక్షల జనాభా అంచనాల ప్రకారం తగిన ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ నుండి 95 లక్షల నిధులు కేటాయించి కావల్సిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. తగిన ఏర్పాట్ల విషయంలో ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. టెండర్లు పూర్తి చేసి టైమ్ లైన్ ప్రకారం ఏర్పాట్లు చేస్తామన్నారు. నగరపాలక సంస్థ తో పాటు ఎండో మెంట్ ద్వారా కూడ చేసే ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వన దేవతల జాతరలో చక్కటి చలుప పందిళ్ళు, భారీ కేడింగ్, భక్తులకు క్యూ లైన్లు, మంచి నీటి సౌకర్యం, మరుగు దొడ్ల సౌకర్యం, స్నాన ఘట్టాలు, లైటింగ్ సిస్టమ్, పార్కింగ్ స్థలాలు లాంటి తదితర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌక్యాలు లేకుండా చేసే ఏర్పాట్లన్ని చేస్తామని తెలిపారు. వచ్చే భక్తుల కోసం చల్లటి త్రాగు నీటి వసతి స్నానాల కోసం స్నాన ఘట్టాలు మరియు కెనాల్ వాటర్ సౌకర్యం కూడ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. వచ్చే భక్తుల భద్రత నేపథ్యంలో పోలీస్ వారి సౌజన్యంతో భారీ బంధోబస్తు ఏర్పాటు అవాంచ నీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పర్వవేక్షణ మరియు కెనాల్ చుట్టు ప్రత్యేక భారీ కేడింగ్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. జాతర సమయంలో 24 గంటలు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నగరపాలక సంస్థ ద్వారా చేయడం జరుగుతుందని 3 షిఫ్టుల వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా వాలంట్రీలకు సంబంధించిన విషయాలను పోలీస్ శాఖ సిబ్బంది ద్వారా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడ జాతర లో అపశృతి జరగకుండా అసౌక్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. గతం కంటే కూడా ఈ సారి భక్తులు అధిక సంఖ్యలో వస్తారన్నా అంచనా ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ భక్తులకు చిన్న ఇబ్బంది కలగకుండా చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ కూడ ఇప్పటికే వనదేవతలను సందర్శించి జాతర ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అసౌక్యాలు కలగకుండా చర్యలు తీస్కోవాలని జిల్లా యంత్రాంగం తోపాటు నగరపాలక సంస్థ ను కూడ ఆదేశించారని తెలిపారు. వారి ఆదేశాల ప్రకారం భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వచ్చిన అనుభావను ధృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌక్యాలు కలగకుండా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ల ఏదుల్ల రాజశేఖర్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, చైర్మన్ పిట్టల శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా ఎండి. ఆయాజ్

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా సిరిసిల్లలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ బదిలీపై జమ్మికుంటకు రానున్నారు. జమ్మికుంటలో ప్రస్తుతం పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ బదిలీపై నర్సంపేటకు వెళ్ళనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తనదైన మార్కు చూపిస్తూ మున్సిపల్ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ జమ్మికుంటను కూడా సిరిసిల్ల మున్సిపాలిటీ లాగా అభివృద్ధి చేస్తారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించే కమిషనర్ ఆయాజ్ పార్టీలకు అతీతంగా పనిచేస్తారని పట్టణంలోని సమస్యలను పరిష్కరిస్తారని ఇక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన కమిషనర్ గా రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

- అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి-16 న దేశవ్యప్త బంద్ లో పాల్గొనాలని కార్మికులు, ప్రజలు పాల్గొనాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పిలుపునిచ్చారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, రైతు, ప్రజా అనుకూల విధానాలకై 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని ఎఐఎఫ్ బి కరీంనగర్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చి సమ్మె గ్రామీణ భారత్ బంద్లో ప్రత్యక్షంగా పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామని బండారి శేఖర్ అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైంది. ఐనా రైతాంగ, కార్మిక, ఉద్యోగ వర్గాల, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది. అచ్ఛాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఈ పదేళ్ళ కాలంలో ప్రజలకు ఏమీ ఒరగలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కానీ నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని అన్నారు.శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయి. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. 2019 - 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయింది. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి-16న దేశవ్యప్త బంద్ లో పాల్గొనాలని కార్మికులు, ప్రజలు పాల్గొనాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పిలుపునిచ్చారు.

వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రుద్ర రాధ సోదరి కూతురు శరణ్య వివాహం అలుగు నూరులోని ఉన్నతి ఫంక్షన్ హాల్ లో జరుగగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.మానకొండూర్ నియోజకవర్గములోని శంకరపట్నం మండలం తాడికల్ ఎంపీటీసీ వరలక్ష్మి సంపత్ ల కూతురు వివాహం కేశవపట్నంలో జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కేషవపట్నం జడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, బీఆర్ఎస్ కేషవపట్నం మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, శ్యామ్ రావు, మల్హార్ రావు, శ్రీనివాస్, సాయికృష్ణ,మధు, రెడ్డవేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్లేట్లు, పుస్తకాల పంపిణీ

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
వసంత పంచమి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థుల కు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ అక్షరాభ్యాసం నేర్చుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.. సరస్వతి విద్యాపీఠం ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని, మనోబలాన్ని అందించి ఒక చక్కటి క్రమశిక్షణ కలిగినటువంటి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని విద్యతోపాటు సంస్కృత రంగంలో ముందుకు సాగించాలని వారు కోరారు.. అనంతరం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం చాలా అభినందనీయమని బాసర సరస్వతి మాత వద్దకి వెళ్లలేనటువంటి తల్లిదండ్రులు సరస్వతి మాత కరుణ కటాక్షాలు పిల్లలకు అందించడానికి అందుబాటులోనే అక్షరాభ్యాసం ఏర్పాటు చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్లేట్స్, స్లేట్ పెన్సిల్స్, ఎగ్జామ్ పాడ్స్, పుస్తకాలు,బుక్కులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాసం నగేష్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి చిదురాల కృష్ణమూర్తి, జెడ్ సి రావికంటి నీలకంఠం,జిల్లా బాధ్యుడు ఆకినపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల రాజు, హరి సుమన్, అయిత రాఘవేందర్..వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యంసాని భాగ్యలక్ష్మి, కోశాధికారి మాడిశెట్టి రేవతి తదితరులు పాల్గొన్నారు..

శ్రీసరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బుధవారం రోజున వసంత పంచమి వేడుకలలో భాగంగా పాఠశాలలోని సరస్వతి మాత మందిరం వద్ద పూజారి సంతోష్ అయ్యగారి చేతుల మీదుగా సరస్వతీ మాత యజ్ఞము చేసి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ అక్షరాభ్యాసంలో జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల నుండి వచ్చిన 60 మంది చిన్నారులకు అక్షర స్వీకారము జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ల రాజమౌళి, కౌన్సిలర్ గాజుల భాస్కర్ పాఠశాల సమితి ప్రబంధకారిణి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి శీలం శ్రీనివాస్ ఆకుల రాజేందర్ దాసరి రవీందర్ గుండా తిరుపతయ్య బుర్ర శివయ్య రావికంటి నీలకంఠం దొంతుల రాజకుమార్ గర్రెపల్లి నిరూపారాణి గర్రెపల్లి అరుణ్ పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్ హితైషులు ,పోషకులు ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
చదువులతల్లి సరస్వతి మాతను ఆరాధించడం వలన సకల శుభాలు కలుగడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయని అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో ఎ.సి కళాశాలలో వసంత పంచమి శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా ఏర్పాటుచేసినటువంటి" అల్ఫోర్స్ వసంతపంచమి మహోత్సవ్-2024 వేడుకలను వేద బ్రాహ్మణుల వేదమంత్రోత్సారణల మధ్య శాస్త్రోక్తంగా జ్యోతిప్రజ్వలన చేసి అమ్మవారి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి మాతను ఆచరించిన వారికి బుద్ధి, ధనం సిద్ధించడమే కాకుండా ఘన విజయాలను సాధించి సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని చెప్పారు. విద్యార్థులందరు ఉపాధ్యాయులు చూపెట్టిన మార్గాలను మరియు భోదించిన విషయాలను క్రమం తప్పకుండా అనుసరించి ముందంజలో ఉండాలని సూచించారు.వసంత పంచమి చాలా విశిష్టమైన రోజు అని, ఈ రోజున అమ్మవారిని ఆరాధించిన వారికి కోరిన ఫలాలను పొందుతారని తెలుపుతూ ప్రత్యేకంగా అమ్మవారి పుణ్యక్షేత్రాలైన కాశ్మీర్ బాసరలో అత్యంత వైభవోపేతంగా వేడుకగా నిర్వహిస్తారని మరియు ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని తెలుపుతూ ప్రతి విద్యార్థి కూడా ఈ రోజున ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించే విధంగా కృషి చేసి సమాజంలో అగ్రగామిగా నిలవాలని సూచించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన భజనలు, ఆలపించినటువంటి సరస్వతి స్తోత్రమ్ మరియు సరస్వతి అష్టోత్తరం, భక్తి పారవశ్యాన్ని నింపింది మరియు విచ్చేసిన వారందరికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పురమల్ల శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
బుధవారం రోజున కరీంనగర్ మార్కెట్‌లోని వెంకటేశ్వరస్వామి గుడిలో సప్తమా బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వర స్వామి గుడిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ సందర్శించారు బుధవారం.మొదటి రోజు గుడిలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి,స్వామి వారి కొరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తదితర అధికారులకు సూచించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

జగిత్యాల, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
వచ్చే వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారులు, ఏ.ఈ.లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎండాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. పైప్ లైన్ లీకేజీ లు, మరమ్మత్తులు, అవసరమైన ఏర్పాట్లు నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు వచ్చే బుధవారం లోగా ఫోటోలు, సంభందిత పంచాయతీ కార్యదర్శుల సంతకాలతో ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. నీటి సమస్య త్రాగునీటి సమస్యలు నివారించెందుకు అవసరమైతే హైరింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 25 లోగా వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, మిషన్ భగీరథ ఈ ఈ శేఖర్, డిప్యూటీ సీఈఓ రఘువరన్, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి దేవారాజ్, ఎంపీడీఓ లు, ఎంపిఓ లు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)
ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్, తెలంగాణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా లేదని, నిరుత్సాహపరిచే విధంగా ఉందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలకు సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని చెప్పడం ఆహ్వానించదగినది అన్నారు. బడ్జెట్లో జిఎస్‌డిపి పెరిగినట్టు చూపిన ఆర్థిక వృద్ధిరేటు మాత్రం తగ్గడం విచారకరమన్నారు. ఎన్నికలకు ముందు వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించ లేదన్నారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీకి నిధులు కేటాయింపులు లేవని ఎప్పుడు మాఫీ చేస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. రబీ సీజన్ రైతుబంధు డబ్బులు ఇంకా రైతులకు అందజేయ లేదన్నారు. వ్యవసాయ శాఖకు కేవలం 19,746 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ వుసే లేదన్నారు. కళ్యాణ లక్ష్మి పథకానికి జిల్లా కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, కూలీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా చేసి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసింది అన్నారు. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా, పంటలకు మద్దతు ధరలు చట్టం చేయకుండా రైతు ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఢిల్లీ నడిబొడ్డున రైతులు సాగించిన పోరాటం మరువలేనిదని,ఆ పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని, రైతుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయలేదన్నారు. మళ్ళీ రైతులు పోరు బాట పడితే పోలీస్ పారా మిలటరీలతో విచక్షణారహితంగా బాష్ప వాయు గోళాలు, లాటి ఛార్జ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతును

ప్రకటిస్తుందన్నారు. అదే సందర్భంలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు గ్రామీణ బంద్ ను పాటించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్,జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్,చెల్పూరి రాములు,దండిగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మీరు బరువు తగ్గాలనుకుంటున్నారా

అయితే రైస్ డైట్ ఫాలోకండి

మన ఇండియన్స్ చాలామంది ఆహారంగా రైస్ ను తీసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అయితే రైస్ ను ప్రతిరోజు తీసుకోవడం వల్ల బరువు పెరగడానికి, కొవ్వుకు దారితీస్తుందని కొంతమంది మీల్స్ కు దూరంగా ఉంటారు.ప్రపంచవ్యాప్తంగా 3.5 బిలియన్లకు పైగా ప్రజలకు బియ్యం ప్రధాన ఆహారం. అనేకమంది మహిళలు పిండి పదార్థాలుగా వీటిని వాడతారు. అయితే ప్రకారం.. గుండె జబ్బులు, రక్తపోటును నివారించడానికి బియ్యం ఆహారం ఒక గొప్ప మార్గం. ఇది రక్తపోటును పరిమితం చేయడానికి సహాయపడుతుంది.రైస్ ను తినడం వల్ల చాలామంది బరువు పెరుగుతున్నాని అనుకుంటున్నారు. అయితే అలాంటివాళ్లు రైస్ డైట్ ఫాలోకావొచ్చు. దీని వల్ల బరువు తగ్గవచ్చు. ఎందుకంటే ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. 2014 కోహెర్ట్ నివేదిక ప్రకారం, రైస్ డైట్ వల్ల వేగంగా, సురక్షితంగా బరువు తగ్గవచ్చని స్పష్టం చేసింది. పురుషులలో, మొదటి నాలుగు వారాలలో సగటున 30 పౌండ్లు కనిపించాయి. ఆడవారు సగటున 19 పౌండ్లు కోల్పోయారు. బరువు తగ్గడమే కాకుండా, అన్నం ఎవరినైనా శక్తివంతం చేస్తుందని నివేదిక పేర్కొంది.ఆహారాలలో రైస్ డైట్ కు మించిది లేదు. దీని ద్వారా పండ్లు, కూరగాయలను ఎక్కువగా తినవచ్చు. బరువు తగ్గడానికి ఉత్తమ డైట్ ఇదేనని చెబుతున్నారు. మీరు రైస్ డైట్ పద్ధతిని ప్రయత్నించడానికి ఆసక్తిగా ఉన్నట్లయితే, మీకు ఏవైనా వైద్య పరిస్థితులు ఉంటే ప్రత్యేకంగా అనుసరించడం ప్రారంభించే ముందు మీరు తప్పనిసరిగా మీ పోషకాహార నిపుణుడు లేదా వైద్యుడిని సంప్రదించాలి. భారతీయులు చాలామంది వరిని ఆహారంగా తీసుకోవడం అలవాటు. అయితే దీని వల్ల పోషకాలు కూడా అంతంత మాత్రమే. చాలా త్వరగా బరువు పెరుగుతున్నట్టు కూడా పలు సర్వేల్లో తేలింది. అలాంటివాళ్లు కచ్చితంగా రైస్ డైట్ ఫాలో అయితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందచ్చు.

ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టి పని చేస్తున్నారా.. చాలా డేంజర్

చాలా మందికి బెడ్‌పై కూర్చుని ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టుకుని పని చేసే అలవాటు ఉంటుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ పెరిగినప్పటి నుంచి చాలామంది ఇంట్లో కూర్చుని ఇలానే వర్క్ చేస్తున్నారు.అయితే ఈ చిన్న పొరపాటు మీ ఆరోగ్యంపై ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపుతుంది. మీ ఒడిలో ల్యాప్‌టాప్ పెట్టుకుని.. మంచంమీద అలా పనిచేయడం మీకు సౌకర్యంగా అనిపించవచ్చు.. అనర్థాలు అయితే చాలా ఉన్నాయి. ఈ అలవాటు మీ ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుందో ఇక్కడ తెలుసుకుందాం...చర్మ వ్యాధులు: ల్యాప్‌టాప్ నుండి వచ్చే వేడి గాలి చర్మంపై చికాకును కలిగిస్తుంది. దీనిని టోస్టెడ్ స్కిన్ సిండ్రోమ్ అంటారు. ల్యాప్‌ను ఒడిలో పెట్టుకుని ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల చర్మవ్యాధులు వస్తాయి.సంతానోత్పత్తిపై ప్రభావం: మీ ఒడిలో ల్యాప్‌టాప్‌తో పని చేయడం పురుషులలో సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. ల్యాప్‌టాప్‌ల నుండి వచ్చే వేడి గాలి స్పెర్మ్ కౌంట్, నాణ్యతను తగ్గిస్తుంది. లాప్‌టాప్ వైర్‌లెస్ ఇంటర్నెట్ సిగ్నల్‌లను (మైక్రోవేవ్‌లు) అందుకుంటుంది, అనేక ఫ్రీక్వెన్సీలలో కిరణాలను విడుదల చేస్తుంది. కాళ్లపై పెట్టుకుని ల్యాప్‌టాప్ వాడితే.. మగవారిలో వీర్య కణాలపై ఎఫెక్ట్ పడుతుంది.

ఈ పాలు తాగితే క్యాన్సర్ పరార్

రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. ఆరోగ్యానికి చీర్స్..!

ప్రస్తుత కాలంలో అందరూ ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి డ్రై ఫ్రూట్స్ తప్పని సరిగా వారి ఆహారంలో చేర్చుకుంటున్నారు.వాటిలో వాల్ నట్ ఒకటి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా తీవ్రమైన వ్యాధుల నుండి మనలను రక్షిస్తుంది. అయితే, వాల్‌నట్ పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మీకు తెలుసా? అవును, వాల్‌నట్ పాలు తాగడం వల్ల బలహీనమైన ఎముకలకు ప్రాణం పోస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. వాల్‌నట్ పాలు అనేది మొక్కల ఆధారిత పాలకు ప్రత్యామ్నాయం. దీనిని వాల్‌నట్‌లు నీటిలో నానబెట్టి తయారు చేస్తారు. వాల్‌నట్ పాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది: వాల్‌నట్ పాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఆహారం. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేసే బెస్ట్ ఫుడ్స్‌లో ఇది ఒకటి.జ్ఞాపకశక్తిని పెంచుతుంది: వాల్‌నట్ డ్రై ఫ్రూట్. ఇది మెదడు శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు జ్ఞాపకశక్తిని పెంచేందుకు చిన్నప్పటి నుంచి వాల్ నట్స్ తినిపిస్తారు. వాల్‌నట్ పాలు మన జ్ఞాపకశక్తిని పెంచుతాయి. మీరు త్వరగా విషయాలు మర్చిపోతే మీరు వాల్నట్ పాలు తాగాలి.ఎముకలను బలపరుస్తుంది: పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వాల్‌నట్ పాలు సాధారణ పాల కంటే మెరుగ్గా ఉంటాయి. ఇది మన ఎముకలను బలపరుస్తుంది. వాల్ నట్ మిల్క్ తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి.డయాబెటిక్‌లో మేలు చేస్తుంది: మధుమేహం అనేది నయం చేయలేని వ్యాధి. మీ ఆహారాన్ని మార్చుకోవడం ద్వారా దీన్ని కొంత వరకు నియంత్రించవచ్చు. వాల్‌నట్ పాలు మధుమేహానికి చాలా మేలు చేస్తాయి. ఇందులోని అనేక ఔషధ గుణాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. జీర్ణవ్య వస్థను మెరుగుపరుస్తుంది: ఈ పాలలో అధిక ఫైబర్ కంటెంట్ ప్రేగు కదలికలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. డైటరీ ఫైబర్ పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది: వాల్‌నట్ మిల్క్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాల్‌నట్స్‌లో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. గుండెకు మేలు చేస్తుంది: మీరు గుండె జబ్బుతో బాధపడుతుంటే వాల్‌నట్ పాలు మీకు మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో కార్డియో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్ పాలు రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. మీరు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే వ్యాధుల ప్రమాదాన్ని నివారించవచ్చు.

నానబెట్టిన వేరుశెనగ ఉదయాన్నే తింటే.. సూపర్ బెనిఫిట్స్

వేరుశనగను సామాన్యుడి జీడిపప్పు అంటారు. వేరుశనగలో ఫాస్పరస్, ప్రొటీన్లు, లిపిడ్లు, ఫైబర్, విటమిన్లు, పొటాషియం, కాపర్, ఐరన్, సెలీనియం, జింక్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.వేరుశెనగలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అవి గుండెకు ఆరోగ్యకరమైన కొవ్వులు. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వేరుశెనగలో రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉండటం వల్ల హృదయనాళ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఈ గింజలను నీటిలో నానబెట్టడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.నానబెట్టిన వేరుశెనగలను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల కలిగే 7 ప్రయోజనాలు ఇవే

శనగలు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇవి రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నియంత్రించగలదు. నానబెట్టిన వేరుశెనగలోని యాంటీఆక్సిడెంట్స్‌ఫ్రీ రాడికల్స్‌తో పోరాడడంలో సహాయపడతాయి, ప్రాణాంతక కణాలను బాడీలో పెరగకుండా నివారిస్తాయి.నానబెట్టిన వేరుశెనగలను ఖాళీ కడుపుతో తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, అసిడిటీ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు నానబెట్టిన వేరుశెనగలను రోజూ ఉదయం తింటే రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.క్యాల్షియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉన్న వేరుశెనగలను నీటిలో నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తింటే ఎముకలు బలపడతాయి. ఎముక సంబంధిత సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.నట్స్‌లో రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా, అనేక అంటువ్యాధులు, వ్యాధులను నివారించవచ్చు.నానబెట్టిన వేరుశనగలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఫైబర్‌పేగుల కదలికలను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుంచి రిలీఫ్ ఇస్తుంది.వేరుశెనగలో ఉండే కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు కంటి చూపును, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి.గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ వివరాలు కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా సంబంధిత డాక్టర్లను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

అమ్మ బాబోయ్.. ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతున్నారా..? ఇక 'ఆ మ్యాటర్'లో జీరోనే

నీరు మన శరీరానికి అత్యంత ముఖ్యమైన పోషకం.. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే.. ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో మనం తీసుకునే నీళ్లు కూడా అంతే ముఖ్యమంటున్నారు ఆరోగ్య నిపుణులు..రోజుకు కనీసం 4 నుంచి 5 లీటర్ల నీటిని తాగాలని సూచిస్తున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో అంతా ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని ఎక్కువగా తాగుతున్నారు. నీరు త్రాగే ప్లాస్టిక్ సీసాలు మన ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనవని.. నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి, మనం మంచి ఆహారం తీసుకుంటాము.. వ్యాయామం చేస్తాము. కానీ మన రోజువారీ జీవితంలో మన ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అనేక తప్పులు చేస్తాము. చాలామంది చేసే పొరపాట్లలో ఒకటి ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించడం. మన ఇంట్లో, ఆఫీసులో ప్రతిచోటా వాటర్ బాటిళ్లను ఉపయోగిస్తారు. ఈ బాటిళ్లు చాలా వరకు ప్లాస్టిక్‌తో తయారు చేసినవి.. ఎందుకంటే అవి ఇతర వస్తువులతో పోలిస్తే చౌకనవి.. మన్నికైనవి. అందుకే.. మనం రోజూ బాటిళ్లను ఉపయోగిస్తాము. చాలా రోజులు అవుతున్నా.. కూడా మనం వాటిని పక్కకు పడేయకుండా.. నీరు నింపి మరి ఉపయోగిస్తాము. వాటిని ఉపయోగించే క్రమం ఇలా కొనసాగుతూనే ఉంటుంది. అయితే మీరు రోజూ వాడే ఈ ప్లాస్టిక్ బాటిల్స్ మీ ఆరోగ్యానికి ఎంత హాని కలిగిస్తున్నాయో తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీని పూర్తిగా ..

ప్లాస్టిక్ బాటిళ్లు ఎలా తయారు చేస్తారు?

ఈ ప్లాస్టిక్ బాటిళ్లను తయారు చేయడానికి, ప్లాస్టిక్ పౌడర్ అంటే మైక్రోప్లాస్టిక్‌లను ఉపయోగిస్తారు. ఈ మైక్రోప్లాస్టిక్‌లు చాలా చిన్నవి.. ఎంతంటే.. మన కంటికి కూడా కనిపించవు.. ఈ మైక్రోప్లాస్టిక్‌లు 5 మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణంలో ఉండే చిన్న కణాలు, ఇవి మన నీటిలో కరిగిపోతాయి. ఈ ప్లాస్టిక్ సీసాలు ప్రతిసారీ నీటిలో కరిగిపోయే మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తూనే ఉంటాయి. వేడి నీటి వాడకం, ఈ మైక్రోప్లాస్టిక్‌లు, రసాయనాలు నీటిలో వేగంగా కరిగిపోయి మన ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని చాలా పరిశోధనలలో వెల్లడైంది.

ఈ మైక్రోప్లాస్టిక్స్ చాలా ప్రమాదకరమైనవి..

మనం ప్లాస్టిక్ బాటిళ్లలోని నీటిని తాగినప్పుడు, మనకు తెలియకుండానే ఈ మైక్రోప్లాస్టిక్‌లను తీసుకుంటాం.. అనేక అధ్యయనాలు ప్రపంచవ్యాప్తంగా బాటిల్ వాటర్ శాంపిల్స్‌లో మైక్రోప్లాస్టిక్ కణాలను గుర్తించాయి. ఈ కలుషిత నీటి నుండి సంభావ్య ఆరోగ్య సమస్యల గురించి ఆందోళనలను పెంచుతున్నాయి. ఈ మైక్రోప్లాస్టిక్‌లతో పాటు, ఈ సీసాలు అనేక రకాల రసాయనాలను కూడా విడుదల చేస్తాయి. దీని వల్ల చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఈ రసాయనాలు ఎలాంటి వ్యాధుల ప్రమాదాలను పెంచుతాయో తెలుసుకోండి.. ఈ మైక్రోప్లాస్టిక్స్, రసాయనాల లీకేజ్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది ఇన్సులిన్ నిరోధకత,బరువు పెరగడం,వంధ్యత్వం,చర్మ క్యాన్సర్,టెస్టన్‌జి,ఈ ప్రమాదాన్ని ఎలా తగ్గించాలి.ఈ వ్యాధులను నివారించడానికి, మేము ప్లాస్టిక్‌కు బదులుగా స్టెయిన్‌లెస్ స్టీల్, గాజు, లేని ప్లాస్టిక్‌తో చేసిన బాటిళ్లను ఉపయోగించవచ్చు. దీనితో మనం ప్లాస్టిక్ కాలుష్యం నుండి మన పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు..

నినాదం మార్కెట్

దాచుకున్నా దోచుకోలేరు

కేవలం రూ.500కే ఈ గోల్డ్ కొనేయొచ్చు

బంగారానికి.. భారతీయ మహిళలకు మధ్య బలమైన బంధముంది. అది మాటల్లో చెప్ప లేనిది. మూటల్లో కొలవలేనిది. ఆదా కోసం అనుకోండి.. ఆదాయం కోసం అనుకోండి.. భవిష్యత్ పెట్టుబడిగా అయినా అనుకోండి..పుత్తడిని కొనాల్సిందే అంటారు. డిజిటల్ గోల్డ్ వచ్చిన తరువాత వేలకు వేలు చేతిలో లేకపోయినా ఓ 500 రూపాయిలు ఉన్నా గోల్డ్ కొనే ఛాన్స్ వచ్చేసింది. ఇక ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ ను ఎప్పుడైతే అందుబాటులోకి తెచ్చిందో.. దీనికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది సక్సెస్ కావడంతో.. ఇప్పుడు అందరి చూపూ దీనిపైనే పడింది.బంగారం కొని ఇంట్లో పెట్టుకోలేరు. అలాగని లాకర్లలో దాచేంత గోల్డ్ ను ఎక్కువమంది కొనలేరు. కొంతమందికి అసలు బంగారం నగలను ధరించడమే ఇష్టముండదు. అలాంటివారందరికీ ది బెస్ట్ ఆప్షన్ సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్. ప్రస్తుతం ఇది ఓపెన్ అయి ఉంది. ఫిబ్రవరి 16 తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఇది నాలుగో సిరీస్. ఆర్బీఐ చెప్పిన ప్రకారం చూస్తే.. ఒక గ్రాము గోల్డ్ రేటు 6 వేల 263 రూపాయిలు. ఒకవేళ మీరు ఆన్‌లైన్‌లో కొంటే.. గ్రాముకు 50 రూపాయిలు డిస్కౌంట్ కూడా ఉంటుంది. అంటే అప్పుడు ఒక గ్రాము 6 వేల 213 రూపాయిలకే వస్తుంది.ఈ స్కీమ్ లో కనీసం ఒక్క గ్రాము బంగారమైనా కొనాలి. అలాగే ఒకే ఆర్థిక సంవత్సరంలో నాలుగు కేజీల వరకు కొనవచ్చు. అది కూడా వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకే ఈ అవకాశం ఉంటుంది. అదే ట్రస్టులైతే 20 కేజీల వరకు కొనుగోలు చేయడానికి అనుమతి ఉంటుంది. 8 ఏళ్ల కాలానికి ఈ స్కీమ్ కింద గోల్డ్ బాండ్ ను జారీచేస్తారు. ఈ టైమ్ పూర్తయ్యాక.. అప్పటి రేటును మీకు చెల్లిస్తారు. బంగారం ధర పెరిగేదే కాని.. తగ్గడం కష్టమని నిపుణులు అంటున్నారు. ఒకవేళ తగ్గినా అదీ స్వల్పంగానే ఉంటుంది. ఆ రకంగా చూసినా ఈ స్కీమ్ మంచిదే. ఒకవేళ మధ్యలో ఈ బాండ్లు వద్దు అనుకుంటే.. 5 ఏళ్ల తరువాత క్యాష్ చేసుకోవచ్చు. ఈ బాండ్స్ కొంటే ముఖ్యమైన బెనిఫిట్స్ ఏంటంటే.. జీఎస్టీ అస్సలు ఉండదు. మేకింగ్ ఛార్జీలు ఉండవు. వీటితోపాటు ఇతర ఛార్జీలు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.మరి ఈ సావరిన్ గోల్డ్ బాండ్లను ఎక్కడ ఎలా కొనాలో చూస్తే.. ఈ స్టాక్ ఎక్స్ ఛేంజీలు, పోస్టాఫీసులు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు.. ఇలా కొన్ని సంస్థల నుంచి కొనుగోలుకు అప్లికేషన్ పెట్టుకోవచ్చు. మీకు బాండ్లను కేటాయించినప్పటి నుంచి వడ్డీ ఉంటుంది. ఈ ఇంట్రస్ట్ మరీ ఎక్కువగా ఏమీ ఉండదు. కేవలం 2.5 శాతం మాత్రమే ఉంటుంది. దీనిని ఆరు మాసాలకు ఓసారి ఇస్తారు. షాపులో బంగారం కొంటే.. దానిని ఎక్కడ దాయాలన్నది పెద్ద టెన్షన్. దొంగల భయం వెంటాడుతుంది. ఈ బాండ్లకు అలాంటి బాధ ఉండదు.ఆన్ లైన్ ద్వారా కొనాలంటే.. నెట్ బ్యాంకింగ్ కు వెళ్లి లాగిన్ అయ్యాక.. మెనూలోని ఈ-సర్వీసెస్ లో ఇన్వెస్ట్ మెంట్ ఆప్షన్ ఉంటుంది. అందులో సావరిన్ గోల్డ్ బాండ్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోండి.

నిన్న ఫ్రాన్స్.. నేడు శ్రీలంక, మారిషస్..

వేగంగా విస్తరిస్తోన్న భారత్ యూపీఐ సేవలు



యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) సేవలలో మన దేశం అగ్రగామిగా నిలుస్తోంది. దేశ వ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్న ఈ డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు దేశం దాటి విదేశాలలో కూడా అమలవుతోంది.ఇప్పటికే ఫ్రాన్స్ దేశంలో యూపీఐ సేవలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో భారతీయ పర్యాటకులు యూపీఐని వినియోగించి ఆన్ లైన్ లో టికెట్లు కొనుగోలు చేయొచ్చు. ఇప్పుడు మరో అడుగు ముందుకేస్తూ.. శ్రీలంక, మారిషస్ దేశాల్లో కూడా యూపీఐ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఈఏ) కీలక ప్రకటన చేసింది. ఫిబ్రవరి 12న శ్రీలంక, మారిషస్‌లలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్‌నాథ్‌లు దీనిని శ్రీకారం చుట్టినట్లు చెప్పింది. అలాగే, రూపే కార్డ్ సేవలు కూడా మారిషస్‌లో ప్రారంభమవుతున్నాయి.

తిరుగులేని ఆధిపత్యం..

ఫిన్‌టెక్ ఇన్నోవేషన్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారతదేశం అగ్రగామిగా నిలిచిందని, భాగస్వామ్య దేశాలతో దేశ అభివృద్ధి అనుభవాలు, ఆవిష్కరణలను పంచుకోవడంపై ప్రధాని మోదీ బలమైన ప్రాధాన్యతనిచ్చారని ఎంఈఏ తెలిపింది. శ్రీలంక, మారిషస్‌లతో భారతదేశం సంబంధాలను దృష్టిలో పెట్టుకొని దీనిని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రయోగం వేగవంతమైన, అతుకులు లేని డిజిటల్ లావాదేవీలను అందిస్తుందని.. దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీని పెంపొందిస్తుందని చెప్పింది. తద్వారా విస్తృత వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

వీరికి ప్రయోజనం..

శ్రీలంక, మారిషస్‌లకు ప్రయాణించే భారతీయ పౌరులకు అలాగే భారతదేశానికి ప్రయాణించే మారిషస్ పౌరులకు యూపీఐ సెటిల్‌మెంట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. మారిషస్‌లో రూపే కార్డ్ సేవల పొడిగింపు మారిషస్‌లోని రూపే మెకానిజం ఆధారంగా మారిషస్ బ్యాంకులు కార్డులను జారీ చేయడానికి, భారతదేశం, మారిషస్‌లో రూపే కార్డ్‌ను ఉపయోగించడాన్ని సులభతరం చేస్తుంది.

ఇప్పటికే ఫ్రాన్స్ లో..

ఈ నెల ప్రారంభంలో, ఫ్రాన్స్ దేశంలో యూపీఐని పని చేయడానికి అనుమతించింది. భారతీయ పర్యాటకులు యూపీఐని ఉపయోగించి ఆన్‌లైన్‌లో టికెట్‌లను కొనుగోలు చేయడం ద్వారా ఈఫిల్ టవర్‌కి తమ సందర్శనను బుక్ చేసుకోవచ్చు. యూపీఐని ఆమోదించిన మొదటి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ నిలిచింది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో పారిస్‌లో ఈ అధికారిక ప్రకటన చేసింది. ఫ్రాన్స్‌లో యూపీఐ చెల్లింపులను అందించిన మొదటి వ్యాపారిగా ఈఫిల్ టవర్ నిలిచింది. టూరిజం, రిటైల్ స్పేస్‌లోని ఇతర వ్యాపారులకు దీనిని విస్తరింపజేయనున్నట్లు ఎన్పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ వెల్లడించింది.

జియోమీ మొట్టమొదటి ఎలక్ట్రిక్ కార్ ఇదే.. టార్గెట్ మాత్రం ఫిక్స్

జియోమీ అంటే అందరికీ గుర్తొచ్చేది స్మార్ట్ ఫోన్లే. రెడ్ మీ బ్రాండ్ నేమ్ తో సూపర్ స్మార్ట్ ఫీచర్లున్న ఫోన్లను అతి తక్కువ ధరకే ఈ చైనా కంపెనీ అందిస్తాంది.ఈ క్రమంలో జియోమీ తన పరిధిని విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. కేవలం స్మార్ట్ ఫోన్ల తయారీకే పరిమితం కాకుండా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీని ప్రారంభించింది. అంతేకాక ఓ కొత్త కారును కూడా ఇప్పటికే తయారు చేసి ప్రదర్శించింది. ఇంకో ఆసక్తికర విషయం ఏమిటంటే జియోమీ రానున్న పదేళ్లకు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. పదేళ్ల కాలంలో ప్రపంచంలోనే టాప్ ఐదు ఎలక్ట్రిక్ కార్ల తయారీదారుల్లో ఒకరిగా ఉండాలన్నదే ధ్యేయంగా తాము పనిచేస్తామని పేర్కొంది. ఈ క్రమంలో జియోమీ ప్రదర్శించిన కారు వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

జియోమీ ఎస్‌యూ7 సెడాన్..

చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ జియోమీ గతవారంలో తన మొదటి ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రదర్శించింది. ఎస్‌యూ7 గా పిలుస్తున్న ఈ కారు సెడాన్ లుక్ లో ఉంది. అంతేకాక జియోమీ స్మార్ట్ ఫోన్లలోని ఆపరేటింగ్ సిస్టమ్ తో మంచి కనెక్టివిటీని అందిస్తుందని కంపెనీ ప్రకటించింది. ఇది ప్రపంచంలోని అతి పెద్ద ఆటో మార్కెట్లో లాంచ్ అవుతున్న వేళ కంపెనీల మధ్య ధరల యుద్ధానికి తెరతీసింది. రానున్న పదేళ్లలో తమ కంపెనీ టాప్ 5 ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారుల్లో ఒకటిగా ఉండాలన్నది తమ లక్ష్యమని జియోమీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ లీ జున్ తెలిపారు. తమ ఎస్‌యూ7 సెడాన్ కారు పోర్షే, టెస్లా వంటి బ్రాండ్ కార్లతో పోల్చదగిన డ్రీమ్ కారుగా ఆయన అభివర్ణించారు. తమ లక్ష్యం చాలా పెద్దదైనప్పటికీ ఆ దిశగా పక్కా ప్రణాళికతో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.బీజింగ్‌లో జరిగిన లాంచ్ ఈవెంట్‌లో లీ జున్ మాట్లాడుతూ రాబోయే 15 నుంచి 20 సంవత్సరాలలో కష్టపడి పనిచేయడం ద్వారా తాము ప్రపంచంలోని టాప్ 5 ఆటోమేకర్లలో ఒకరిగా అవుతాం.. చైనాలో మొత్తం ఆటోమొబైల్ పరిశ్రమను పైకి తీసుకురావడానికి కృషి చేస్తామని అని చెప్పారు.

అత్యవసరంగా డబ్బు కావాలా?

-తక్కువ వడ్డీపై ఇన్ స్టంట్ లోన్ ఇచ్చే బ్యాంకులివే..

పర్సనల్ లోన్లకు ఇటీవల కాలంలో డిమాండ్ బాగా పెరిగింది. ఎక్కువ మంది వీటిని తీసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరిపైనా ఆధారపడకుండా..ఇన్ స్టంట్ విధానంలో లోన్లు కావాలంటే పర్సనల్ లోన్లే బెస్ట్ ఆప్షన్. అయితే ఈ లోన్లు అధిక వడ్డీ రేటుతో వస్తాయి. ఈ పర్సనల్ లోన్లు తీసుకునే ముందు వడ్డీ రేట్లను తనిఖీ చేయాలి. వివిధ బ్యాంకులతో వడ్డీ రేట్లను సరిపోల్చాలి. ఎందుకంటే ఈ వడ్డీ రేటు ఒక్కో బ్యాంకులో ఒక్కో రకమైన వడ్డీ రేటు ఉంటుంది. పైగా ఈ కొత్త సంవత్సరంలో చాలా బ్యాంకులు తమ వడ్డీ రేట్లను సవరించాయి. ఈ క్రమంలో మీరు పర్సనల్ లోన్ కి వెళ్లే ముందు వివిధ బ్యాంకుల్లో వడ్డీ రేటు ఎంత ఉందో చూసుకోవడం అవసరం. ఈ క్రమంలో మన దేశంలో అతి పెద్ద రుణదాతలైన హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి బ్యాంకుల్లో వడ్డీ రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం..

క్రెడిట్ స్కోర్ కీలకం..

సాధారణంగా రుణదాతలు ఎక్కువ క్రెడిట్ స్కోర్లు

గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినికి ఇన్‌స్పైర్ అవార్డు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మ్నినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాల జీ వారు విడుదల చేసిన జాబితా లో గర్రెపల్లి మోడల్ స్కూల్ లో చదువు తున్న చెలుకల సం జన ఇన్స్పైర్ అవార్డు 2023,24 కుఎంపిక యిందని ప్రిన్సిపాల్ ఏరువ రఘునాథ్ తెలియ జేసారు. ఈ మేరకు ఫోర్త్ లైట్ బ్లూ టు రెడ్యూస్ ట్రాఫిక్ జామ్స్ అనే అంశం పై సైన్స్ టీచర్స్ ఆధ్వ ర్యంలో ఎంపికయిందని,ఇందుకు గాను విద్యార్థి ని సైన్టీచర్లకు అభినందనలు తెలియజేసారు.

దర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):

దర్మకర్తల మండలిని ఏర్పాటు కు దేవాలయ శా ఖ దరఖాస్తులు కోరుతోంది అని దేవాలయ శాఖ ,వరంగల్ జోన్ ఉప కమీషనర్ టి. శ్రీకాంత రా వు తెలియజేశారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ము నకు,పెరుకగిద్ద శ్రీ ఆంజ నేయస్వామి దేవాలయమునకు,పూసల గ్రామం లోని శ్రీ శంబు స్వామి దేవలయమునకు 20 రో జుల తర్వాత 5 గురు సభ్యులతొ కూడిన దర్మక ర్తల మండలిని ఏర్పాటు చేస్తామని ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ ఉప కమీషనర్ టి. శ్రీకాంత రావు పేర్కొన్నారు. అలాగేఆసక్తి గలవారు వా రితో పాటు వ్యవస్థాపక కుటుంబ సభ్యులు 20 రోజుల లోగా ఉప కమీషనర్,దేవాదాయ ధర్మా దాయ శాఖ, వరంగల్ కి లేదా శ్రీయుత సహాయ కమీషనర్,దేవాదాయ ధర్మాదాయ శాఖ,కరీంన గర్ కి దరఖాస్తులు పంపవలసిందిగా ప్రకటనలో తెలియ జేశారు.

సుల్తానాబాద్ ఎంపీడీవోగా నీలగిరి దివ్య దర్శన్ రావు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

సుల్తానాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధి కారిగా నీలగిరి దివ్య దర్శన్ రావు పదవి బాధ్య తలు చేపట్టారు.ఈ మేరకుఎంపిపి పొన్నమనేని బాలాజీరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఫయాజ్ అలీ,ఎంపీటీసీలు ఫకీర్ యా దవ్,మీసా లక్ష్మి సత్యనారాయణ,గడ్డంరాజమ ణి మహిపాల్ రెడ్డి తోపాటు కార్యాలయ సిబ్బం ది పాల్గొన్నారు.

జాతీయ రహదారి భూ సేకరణపై ఆర్‌డిఓ సమావేశం

మంథని ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

జాతీయ రహదారి నెం.163జీ నిర్మాణము కొరకు చేయు భూసేకరణలో భాగముగా ముత్తారం మండలము మైదంబండ గ్రామంలో మంథని రెవెన్యూ, డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. మైదంబండ గ్రామములో భూసేకరణ సంభందించి అవార్డు విచారణ నిర్వహించారు. ఈ సమావేశం లో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎన్ఏ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఇట్టి సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ నివృతి చేసారు. ఈ కార్యక్రమములో, తహశీల్దార్ సుమన్ ,మాజీ సర్పంచ్ శరద-సదానందం, శ్యామల-సదానందం, భవాని ప్రసాద్ శ్రీధర్, భూ నిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

మంథని ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో మంథని కే డి సి సి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ కుమారుడు మనీష్- సుమన మంథని ఆర్ఆర్ గార్డెన్ లో హిమబిందు-ప్రశాంత్ ఎడ్ల శృతి -సతీష్ పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని ఎంపీపీ కొండా శంకర్ ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సదానందం పర్వతాలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరభ్యాసం

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

వసంతపంచమిని పురస్కరించుకొని స్థానిక ఇం డియన్ పబ్లిక్ పాఠశాలలొ బుధవారం సామూ హిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వ హించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన వసంత పంచమి వే డుకల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య తల్లిండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షర భ్యా సం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయిని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉండాలనే మన ఇసుక వాహనం

జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల, ఫిబ్రవరి (నినాదం న్యూస్):

జిల్లాలో భవన నిర్మాణాల, ఇతర అవసరాలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి మన ఇసుక వాహనం వెబ్ సైట్ ను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా వ్యాప్తంగా 6 ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధర్మపురి మండలంలోని రాజారాం, ఆరేపల్లి, కోరుట్ల మండలంలోని పైడిమడుగు, రాయికల్ మండలంలోని కుటిక్యాల, జగన్నాథ్ పూర్, మల్లాపూర్ మండలంలోని సాతారం, మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్, కథలాపూర్ మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామాలలో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్ సైట్ (https://tsmiv.cgg.gov.in) ద్వారా పొందవచ్చని తెలిపారు. గూగుల్ లో మన ఇసుక వాహనం ఓపెన్ చేసి ఇసుకను బుకింగ్ చేసుకుంటే వారికి దూరాన్ని బట్టి చెల్లింపుల ఆధారంగా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ఇసుకను ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా అక్రమ ఇసుక రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో వినియోగదారుని హెల్ప్ డెస్క్ నెంబర్లు 040-23120421/ 8333923732/ 9032299262 కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 11 జిల్లాల్లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే పారదర్శకంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లాలోని నిర్మాణ రంగంలో ఉన్నవారు కానీ, భవన నిర్మాణ యజమానులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల పనులను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న పక్షంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అమలుపరుస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రానున్న కాలంలో ఇసుక వినియోగంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లాలోని ఇసుక రవాణాదారులు, ట్రాక్టర్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ గోదావరి నదీ పరివాహక ప్రాంతాలలోని ఇసుకను ప్రజల అవసరానికి వినియోగించుకునే విధంగా మన ఇసుక వాహనం కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో సిసిజి డైరెక్టర్ వై.యం. గోపాల కృష్ణ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా పరిషత్ డిప్యుటి సి.ఈ.ఓ. రఘువరన్, మైనింగ్ ఏ.డి.విజయ్ కుమార్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, రాయికల్, ధర్మపురి తహసిల్దార్లు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన సిఓఈ బెల్లంపల్లి

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ), మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి విద్యార్థులు తమ సత్తా చాటారు.8మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ పలితాలు సాధించిననట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.వీరిలో దుర్గం చరణ్ తేజ్ 85.04శాతంతో కళాశాల టాపర్ గా నిలువగా,తరువాతి స్థానాల్లో తీగల ఆశ్రిత్(83.64),దుర్గం అభిరనందన్ (75.50), లింగంపల్లి అంజి(63.39),ఆకుతోట శివసాయి(58.17),కామెర విష్ణుచైతన్య(55.16),పుట్టల శివ(54.92),కొందుకూరి దిలీప్(50.11) విద్యార్థులు తరువాతి స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.వీరితో పాటు మరో 5గురు ఐఐటి అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచడమే కాకుండ ఎక్కువ మంది అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించే అవకాశం ఉండటం అభినందనీయమని ఆదిలాబాద్ రీజియన్ ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఆనందం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆమె ఫోన్ ద్వారా విద్యార్థులను,ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.జనవరి 27నుండి 31వరకు జరిగిన జెఈఈ మెయిన్స్-2024 మొదటి సెషన్ కు కళాశాల నుండి 39మంది విద్యార్థులు హాజరయ్యారు.ఏప్రిల్ లో 2వ సెషన్ జరుగుతుందని ఈ రెండింటిలో ఉత్తమ ఫలితాన్ని తీసుకొని కటాఫ్ పర్సెంటైల్ తో అడ్వాన్స్డ్ కు అర్హత ఇస్తారు.వీరికి జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఉంటుందని,ఇందులో ప్రతిభ చూపిన వారికి దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటి లలో అడ్మీషన్స్ ఇస్తారని తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో సిఓఈ సూపరింటిండెంట్ అవదూత రాజశేఖర్,వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,అధ్యాపకులు నాగినేని శ్రీరామవర్మ,మిట్ట రమేష్,చందా లక్ష్మీనారాయణ,కట్ల రవీందర్,ముద్దసాని శోభ సిబ్బంది సమేందర్,తేజశ్వి,రాజశేఖర్,ఐ.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత, గంజాయి మత్తులో చిత్తు కావొద్దు

ధర్మారం ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

యువత గంజాయి మత్తులో పడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని, మత్తు పదార్థాలతో కలిగే నష్టాలు పై అవగాహన కార్యక్రమం మండలంలోని బొమ్మరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం రోజు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీని పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి గంజాయి కి, గాని ,మత్తు పదార్థాలకు గాని దూరంగా ఉండాలని ఆయన గ్రామంలో యువకులను ఉద్దేశించి అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ తో పాటు కానిస్టేబుళ్లు మధుసూదన్, రంజిత్ మరియు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ హేమలత, బోడ రవీందర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసం

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలోని జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని బుధవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా అధిక సంఖ్యలో పిల్లలతో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా పలువురు వేద పండితులు మాట్లాడుతు వసంత పంచమి సందర్భంగా అక్షర బ్యాసం చేయించుకున్న చిన్నారులకు విశిష్టమైన జ్ఞాపకశక్తి,దారణ శక్తి కలిగి జీవితంలో ఎన్నో విజయాలు సాధిస్తారన్నారు. అక్షరాభ్యాసంలో పాల్గొన్న విద్యార్థులు తల్లిదండ్రులకు బాసర అమ్మవారి చిత్రపటం,కుంకుమ,ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ సూరం లక్ష్మీనారాయణ,ప్రిన్సిపల్ నగేష్,కార్యదర్శి కోడిపాక విద్యాసాగర్, పూదరి సత్యనారాయణ పలువురు చిన్నారులు,తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవోపేతంగా బుగ్గ దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కణాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయం ఆవరణలో బుధవారం వైభవోపేతంగా ధ్వజస్తంభం ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,ఎమ్మెల్సి దండే విటల్,కెవి ప్రతాప్,ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్,మునిమంద రమేష్,రత్నం ప్రదీప్,టిపిసిసి ప్రచార కమిటి జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కాశీలోని ఓ మఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి హాజరై ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో ఆద్యాంతం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో వేద పండితులు సతీష్ శర్మ,శ్రీ రాంభట్ల సుభాష్ శర్మ,జక్కెపల్లి శిరిష్ శర్మ,ఆలయ చైర్మన్ మాసాడి శ్రీదేవి,ధర్మకర్తలు బామిండ్లపల్లి గోపి,జిల్లపల్లి వెంకటస్వామి,అభినవ సంతోష్,ఆలయ ఈవో బాపిరెడ్డి,సిబ్బంది భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు హాజరైన దాతలు సుంకే రాజేశ్వరి,రాజేష్ దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు

మల్యాల, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) మల్యాల మండలం నూక పెల్లి గ్రామంలోని ధ్యాన జ్ఞాన విజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఉదయం పంచామృత అభిషేకము నిర్వహించి నూతన పట్టు వస్త్రాలను అలంకరించారు. ఆలయంలోహోమం నిర్వహించారు.వసంత పంచమి సందర్భంగా జగిత్యాల జిల్లా నుంచి వచ్చిన వందలాది మంది దంపతులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మిట్టపెల్లి విమల సుదర్శన్ దంపతులు మాజీ ఎమ్మెల్సి,ఆలయ చైర్మన్ బండారి కమలాకర్ రావు, ఆలయ కార్యనిర్వాహనాధికారి అంగళి రాజన్న,కోశాధికారి ఎల్లాల గోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ వంగల రమేష్ మారంపెల్లి గంగాధర్, నులుగొండ సురేష్, కెల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మల్యాల సి ఐ దామోదర్ రెడ్డి ఎసైలు అబ్దుల్ రహీమ్, కుమారస్వామి లు బందోబస్తు పర్యవేక్షించారు.

రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

గోదావరిఖని ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్): బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎం. శ్రీనివాసులు ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ, ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వేగవంతంగా గృహ జ్యోతి లబ్ధిదారుల ఆన్ లైన్ పనులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాలలో ఒకటైన గృహ జ్యోతి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ కార్యక్రమ ఆ న్లైన్ నమోదు కార్యక్రమం వేగవంతంగా నిర్వ హించబడుతుందని ఏఈ రంగు శంకర్ తెలిపా రు.ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు లం దరిని పరిశీలించి ఆన్లైన్ చేస్తున్నట్లు ఈనెల 15న చివరి తేదీ ఉన్నందున లబ్ధిదారులందరూ సద్వి నియోగం చేసుకోవాలని ఏఈ శంకర్ పిలుపు ని చ్చారు.

ఏసిపిల బదిలీలు

-పెద్దపల్లి ఎసిపిగా గజ్జి క్రిష్ణ
-గోదావరిఖని ఏసిపిగా మడత రమేష్

పెద్దపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :

పెద్దపల్లి ఎసిపిగా గజ్జిక్రిష్ణ నియామకమయ్యారు. బుధవారం పోలీసు శాఖ రాష్ట్ర స్థాయిలో ఎస్డీపిఓల బదిలీల ప్రక్రియ చేపట్టింది. దీనిలో భాగంగా వరంగల్ కమిషనరేట్ సిసిఆర్బి లో పనిచేస్తున్న క్రిష్ణను పెద్దపల్లి ఏసిపిగా పోస్టింగ్ ఇస్తూ డిజిపి ఉత్తర్వులు జారీచేసారు. గజ్జికృష్ణ గతంలో బసంత్ నగర్,కాల్వశ్రీరాంపూర్ మొదలగు ప్రాంతాల్లో ఎస్సైగా,సిఐ గా గోదావరిఖని వన్ టౌన్,టు టౌన్ లలో ప్రశంసనీయంగా పనిచేసి ఆపై డిఎస్పీగా పదోన్నతి పొందారు. అటుపై వరంగల్ కమిషనరేట్ లోని జనగాం ఏసిపిగా కూడా పనిచేసారు. పెద్దపల్లి ప్రాంతంలో ఆయన ఎస్సైగా పనిచేసిన సమయంలో చేసిన సామాజిక కార్యక్రమాలు అప్పట్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. అదే అధికారి ప్రస్తుతం ఉన్నతాధికారిగా రావటంతో స్థానికప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రస్తుతం డిజిపి కార్యాలయ వెయిటింగ్ లో ఉన్న మడత రమేష్ ను గోదావరిఖని ఏసిపిగా నియమితులయ్యారు. రమేష్ గతంలో మంథని సిఐ గా పనిచేసారు.

వైద్యుల నిర్లక్ష్యానికి
బాలింత మృతి

- బాలింత మృతికిమత్తు డాక్టర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమా.?
- న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన
- నిర్లక్ష్యంగా వైద్యం చేసిన డాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి.
- ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):
వైద్యుల నిర్లక్ష్యంతో ఓ మగ బిడ్డకు జన్మనిచ్చిన బాలింత 24 గంటలు గడవకముందే మృతి చెందిన సంఘటన జమ్మికుంట పట్టణంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.... వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన మ్యాదగోని మానస(24) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన జొంగోని ప్రశాంత్ తో వివాహం కాగా మనసుకు మొదటి కాన్పులో బాబు జన్మించగా రెండవ కాన్పు కోసం సోమవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం ఆపరేషన్ చేసిన వైద్యులు మగ బిడ్డ జన్మించినట్లు చెప్పారు. మానసకు అధిక రక్తస్రావంతో పాటు విపరీతంగా నొప్పులు లోబీపీ కి గురి కావడంతో విషయాన్ని వైద్యుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు చెప్పారు. సాయంత్రం వరకు పరిస్థితి విషమించడంతో వైద్యులు మానసను వరంగల్ లోని తమ హాస్పిటల్కు సంబంధించిన ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. అక్కడ పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్ కు తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు చెప్పారు. మానస మృతికి జమ్మికుంట వైద్యులే కారణం అంటూ మృతదేహంతో ఆసుపత్రి ఎదుట బుధవారం మృతులాని కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. తన భార్య చావుకు మత్తు వైద్యుడు సుధాకర్ రావు, శ్రీరామ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు రాణి, రాములు కారణమని, మత్తు డోసు ఎక్కువ ఇవ్వడంతో పాటు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మానస మృతి చెందిందని భర్త శ్రీకాంత్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ తెలిపారు. వైద్యం వికటించి బాలింత మృతి చెందింది అనే విషయాన్ని తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకొని వైద్యుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వైద్యం చేసిన వైద్యులతో పాటు ఆసుపత్రి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రికార్డు స్థాయిలో గంజాయి దహనం

- ఒక్క రోజులో 21 కోట్లు విలువ గల 11 క్వింటాళ్ల గంజాయి దహనం
- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):
భద్రాద్రి జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,061 కేజిల నిషేధిత గంజాయిని మంగళవారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేసారు . దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ 27 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్ మరియు సభ్యులైన ఓఎస్డి సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేందర్రావు గార్ల ఆధ్వర్యంలో కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నిషేధిత గంజాయిని మంగళవారం దశల వారీగా విభజించి దహనం చేసారు. ముందుగా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్న వారిని అరికట్టడం కోసం జిల్లా పోలీస్ శాఖలో రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారితో పాటు ఓఎస్డి సాయి మనోహర్,ఏఎస్పీ పరితోష్ పంకజ్,డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై ఇన్స్పెక్టర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి నీకు లేదు

- భార్య బిడ్డను అడ్డం పెట్టుకుని సెంటిమెంట్ తో గెలిచినవ్.
- రెండో విడత దళిత బంధు నిధులు రాకుండా చేసింది నువ్వు కాదా.
- ఎమ్మెల్సీ హోదాలో నిధులు ఎందుకు తీసుకురాలేదు.
- నీ స్వార్థం కోసం దళిత బంధు నిధులను ఆపింది నిజం కాదా.
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నీ పద్ధతి మార్చుకో.
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటు సాక్షిగా దాదులకు గురై ఆంధ్ర నాయకుల చేతిలో పెప్పర్ స్ప్రే లకు గురై తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ భార్యాబిడ్డలను అడ్డం పెట్టుకొని చస్తాను అని బెదిరించి సెంటిమెంటుతో హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి గాని వయస్సు గాని నీకు లేదని ఆయన కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడత దళిత బంధు రాకుండా ఆపింది నువ్వు కాదా నీ అంతరాత్మను అడుగు తెలుస్తుంది అని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ హోదాలో ఉన్న నువ్వు రెండో విడత దళిత బంధు నిధులను ఎందుకు తీసుకురాలేదో హుజురాబాద్ నియోజకవర్గం దళితులకు దళిత కుటుంబాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నీకు ఉందని ఆయన అన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు అవసరం కోసం అడ్డదారులు తొక్కే నువ్వు మంత్రి పొన్నం ప్రభాకర్ ను అసెంబ్లీ సాక్షిగా విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అప్పటి కాంగ్రెస్ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పార్లమెంటులో మాట్లాడిన తీరు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని తెలంగాణ పోరాట యోధుడు పొన్నం ప్రభాకర్ అయితే తెలంగాణ పోరాట ద్రోహి కౌశిక్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై మానుకోటలో రాళ్లు విసిరింది నువ్వు కాదా అది ప్రజలందరికీ తెలుసు అని పొన్నం ప్రభాకర్ ను విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఆయన అన్నారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజా ప్రతినిధి లాగా కొనసాగాలి తప్ప బెదిరింపులకు పాల్పడితే రాజకీయం చేయడానికి ఇది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదని ప్రజల చేత ఎందుకో బడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఇంకొకసారి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కేసీఆర్ చేసింది దొంగ దీక్ష
-తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం

కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):
మేడిగడ్డ రావడానికి ముఖం లేక, నల్లగొండలో సభ పెట్టుకున్న కెసిఆర్, అవసరానికి వాడు కొని వదిలేయడం కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య, చావు నోట్ల కేసీఆర్ చేసిన దీక్ష దొంగ దీక్ష-గజ్జెల కాంతం,కెసిఆర్ కు పుట్టుకతోనే అబద్ధాలు ఆడడం అలవాటు అని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెలకాంతం అన్నారు. ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కెసిఆర్ స్కాములు చేయడం కోసం స్కీములు పెట్టాడని, కాలేశ్వరం ప్రాజెక్టు 35 వేల కోట్ల రూపాయల వ్యయం అయితే, దాన్ని ఒక లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకు తిన్నారు ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి అడిగే ముఖం లేక నల్గొండలో సభ పెట్టుకొని ముఖం చాటేసాడు, కెసిఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో ప్రజలకు తెలియ చెప్పాలి, ఆరు లక్షల కోట్లు అప్పు చేసి మూడు లక్షలు ఖర్చుపెట్టి, మూడు లక్షలు జేబులో వేసుకున్నాడు. హైదరాబాదు చుట్టుపక్కల సుమారు 30 వేల ఎకరాల భూమిని బడా బాబులకు దార దత్తం చేశారు. కృష్ణ ట్రిబ్యునల్ కేంద్రం ఆధీనంలో ఉంటది. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కృష్ణా జలాల మాట ఎందుకు గుర్తుకు రాలేదని అడుగుతున్నాం, ఆంధ్రప్రదేశ్ పోయి అక్కడ సీఎం వైఎస్ జగన్ రెడ్డితో చెట్ట పట్టాలు వేసుకుని తిరిగి, దావత్ చేసుకుని వట్టి చేతులతో వచ్చిన నీవు కృష్ణాజిల్లాల మీద మాట్లాడడం విడ్డూరంగా ఉంది. పార్లమెంటులో నీ సభ్యులు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు, తెలంగాణలో మిగులు ఉన్న బడ్జెట్ ను అప్పుల పాలు చేసి కాళీ చిప్ప చేతికి ఇచ్చినావు. 10 సంవత్సరాల లో కేటీఆర్ 500 కోట్లతోని అండర్ గ్రౌండ్ లో విలాసవంతమైన భవనం నిర్మించుకున్నది వాస్తవం కాదా దుబాయిలో కవిత అత్యంత సంపన్నులు ఉండే ప్రాంతంలో మూడు ప్లాట్లు కొన్నది నిజం కాదా కెసిఆర్ స్వార్థానికి ఎంతో మంది అమాయకులు బలైనారు, తెలంగాణను ఉద్యమం చేసి సాధించానని చెప్పుకుంటున్న కేసీఆర్ మాటలు పచ్చి అబద్ధాలు. ఈనెల 17 తారీకున హైదరాబాదులోని సెంటర్ కోర్టులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సముద్రాల అజయ్ గజ్జల ఆనంద్ రావు కొండ్ర సంపత్ ఆవాలు లతా చంద్రమౌళి గణేష్ ఆనంద్ సంజీవ్ కొండ్ర స్వరూప చంద్రశేఖర్ బొబ్బిలి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పాన్ ఇండియా రేంజ్‌లో ఇస్మార్ట్ శంకర్ పార్ట్ 2

మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. లైగర్ తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్ కు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి. ఇప్పుడు అప్‌డేట్ విషయంలో మాత్రం సైలెంట్‌గా ఉన్నారు. లైగర్ తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు.దీంతో నెక్స్ట్ తో టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్... హిట్ ఫార్ములాకు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో సూపర్ హిట్ అయిన ఇస్మార్ట్ శంకర్.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే ఈ కు సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ప్రజెంట్ ఈ ను ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్.డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. కానీ ఇంత వరకు ప్రమోషన్స్ మాత్రం స్టార్ట్ చేయలేదు టీమ్. పాన్ ఇండియా రిలీజ్ అంటే మినిమమ్ నెలన్నర ముందు నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ అవ్వాలి. కానీ డబుల్ ఇస్మార్ట్ టీమ్ మాత్రం ఇంత వరకు ఆ ఊసే ఎత్తటం లేదు. అసలు షూటింగ్ స్టేటస్ ఏంటన్న విషయంలో కూడా క్లారిటీ లేదు. మరి ఇప్పటికైనా పూరి టీమ్ ప్రమోషన్స్ షురూ చేస్తుందేమో చూడాలి.

ఓటీటీలోకి వచ్చేసిన రొమాంటిక్ లవ్ స్టోరీ



అశోక్ సెల్వన్ హీరో గా నటించిన లేటెస్ట్ మూవీ సబా నాయగన్..ఈ మూవీలో కలర్ ఫోటో ఫేమ్ చాందిని చౌదరితో పాటు మేఘా ఆకాష్ మరియు కార్తిక మురళీధరన్ హీరోయిన్లు గా నటించారు. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ప్రభాస్ సలార్ కు పోటీగా డిసెంబర్‌లో 22 న థియేటర్ల లో రిలీజై మంచి వసూళ్లను రాబట్టింది.సబా నాయగన్ మూవీ వాలెంటైన్స్ డే కానుకగా బుధవారం ఓటీటీలో రిలీజైంది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ సినిమా ను రిలీజ్ చేశారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ట్రెండింగ్ మూవీస్‌లో ఒకటిగా సబా నాయగన్ నిలిచింది. తాగిన మత్తు లో సబా (అశోక్ సెల్వన్) అనే యువకుడు న్యూసెన్స్ క్రియేట్ చేస్తాడు. అతడిని పోలీసులు అరెస్ట్ చేస్తారు. లవ్ ఫెయిల్యూర్‌తోనే సబా పిచ్చి పిచ్చిగా ప్రవర్తించాడని పోలీస్ ఆఫీసర్ అర్థం చేసుకుంటాడు. అతడి ప్రేమకథను గురించి అడుగుతాడు. సబా జీవితంలోకి వచ్చిన రియా, మేఘ, దీప్తి ఎవరు.. అస్సలు ఈ ముగ్గురిలో సబా ఎవరిని ప్రేమించాడు అన్నదే ఈ మూవీ కథ.డిఫరెంట్ టైమ్ పీరియడ్స్‌లో సాగే లవ్ స్టోరీగా దర్శకుడు సీఎస్ కార్తికేయన్ ఈ మూవీని తెరకెక్కించాడు. థియేటర్లలో ఈ మూవీ పదిహేను కోట్లకుపైగా వసూళ్లను దక్కించుకున్నది. ఈ రొమాంటిక్ లవ్ స్టోరీని స్క్రీన్‌పై ప్రజెంట్ చేసిన తీరుతో పాటు అశోక్ సెల్వన్, మేఘాకాష్, చాందిని చౌదరి యాక్టింగ్ అభిమానులను ఎంతగానో మెప్పించాయి..కాగా సబా నాయగన్ మూవీ చాందిని చౌదరి ఫస్ట్ తమిళ్ మూవీ కావడం విశేషం. కాలేజీలో సబాను ప్రేమించే యువతిగా చాందిని చౌదరి కనిపించింది.గ్లామర్ రోల్ కాకుండా యాక్టింగ్‌కు స్కోప్ ఉన్న పాత్రను ఎంచుకొని తొలి సినిమాతోనే వైవిధ్యతను చాటుకున్నది.

ఓజీ మూవీలో భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉంది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఓజి'. సాహో దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో చాలా కాలం తర్వాత పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. అంతేకాదు ఈ మూవీ బ్యాక్డ్రాప్ మరియు నటీనటుల ఎంపిక వంటి చాలా విషయాలు ఎంతో ఇంట్రెస్టింగ్గా ఉన్నాయి. పవన్ కెరీర్లోనే 'ఓజి' మూవీ భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుంది.అలాగే పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే.సల్మాన్ ఖాన్ 'టైగర్ 3'లో విలన్ గా నటించి మెప్పించిన ఇమ్రాన్ ఇప్పుడు ఓజీలో నటిస్తుండటంతో సినిమాకు మరింత బజ్ క్రియేట్ అయ్యింది. అయితే తాజాగా అతడు ఓ బాలీవుడ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఓజీ మూవీ షూటింగ్ విశేషాలను పంచుకున్నాడు. ఈ మేరకు ఇమ్రాన్ హష్మీ మాట్లాడుతూ.. ఓజీ మూవీలో భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ ఈ సందర్భంగా సౌత్ ఫిలిం మేకర్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. బాలీవుడ్ తో పోలిస్తే దక్షిణాది దర్శక-నిర్మాతలు చాలా ముందున్నారని, వాళ్లు చాలా క్రమ శిక్షణతో పనిచేస్తారని అన్నారు.అందుకే సౌత్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయంటూ దక్షిణాది మూవీ మేకర్స్ పై ఇమ్రాన్ ప్రశంసలు కురిపించాడు.ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. "బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ కంటే సౌత్ ఫిల్మ్ మేకర్స్ చాలా క్రమశిక్షణతో ఉంటారు. సినిమా కోసం వారు ఖర్చు చేసే ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. హిందీ సినిమాల్లో అలా కాదు. సినిమా కంటే కూడా నటీనటులకి ,ఇతర వాటికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అలా సినిమాకు పెట్టే డబ్బు చాలా వృధా అవుతుందనేది నా అభిప్రాయం. అలాగే, వీఎఫ్ఎక్స్ వర్క్ తో పాటు పాత్ బ్రేకింగ్ కథల విషయానికి వస్తే.. దక్షిణాది చిత్రనిర్మాతలు బాలీవుడ్ కంటే ముందున్నారని చెప్పుకొచ్చారు.. ప్రస్తుతం ఇమ్రాన్ హష్మీ కామెంట్స్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారాయి.

క్యూట్ ఫొటోలతో కేకపెట్టిస్తుంది

అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. ఆతర్వాత సమ్మోహనం తో సూపర్ హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. అదితి రావు హైదరి.. చెలియా తో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. చూడ చక్కని రూపంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్ లో పలు ల్లో నటించినప్పటికీ చెలియా తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది అదితి రావు హైదరి. ఆతర్వాత ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వం వహించిన సమ్మోహనం తో తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఈ లో సుధీర్ బాబు హీరోగా నటించాడు. మొదటి అయినా తెలుగులో చక్కగా మాట్లాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది అదితి. ఆతర్వాత వరుసగా లు చేసింది ఈ చిన్నది. సమ్మోహనం సూపర్ హిట్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా వరుణ్ తేజ్ తో అంతరిక్షం, నాని , సుధీర్ బాబు మల్టీస్టారర్ వి, శర్వానంద్, సిద్దార్థ్ మల్టీస్టారర్ మహాసముద్రంలాంటి లు చేసింది కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది అదితి రావు హైదరి. తమిళ్ లోనూ ఇప్పుడు ఈ చిన్నది పెద్దగా కనిపించడం లేదు'. అక్కడ హే సినామిక అనే లో నటించింది. ఈ లో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. అలాగే కాజల్ అగర్వాల్ మరో హీరోయిన్ గా నటించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. సోషల్ మీడియాలో అదితి షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. చీరకట్టుతో పాటు మోడ్రన్ డ్రస్సుల్లోనూ అదరగొడుతుంది ఈ అమ్మడు. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది అదితి రావు హైదరి. చీరకట్టులో ఈ అమ్మడి అందం మరింత ఎక్కువైంది అంటున్నారు ఫ్యాన్స్. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ వస్తున్నాయి.

వెబ్ సిరీస్‌ల్లో నటిస్తున్న ప్రియమణి

ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. రావణ్ చిత్రం ద్వారా హిందీ చిత్రసీమ లోకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో ఎవరే అతగాడు తో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన యమదొంగ తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నిజానికి జగపతి బాబు హీరోగా నటించిన పెళ్ళైన కొత్తలో అనే తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'యమదొంగ'లో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తెలుగు ప్రేక్షకుల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకుంది. అప్పటి వరకూ తెలుగింటి అమ్మాయిలా ఉన్న ప్రియ ద్రోణాతో గ్లామర్ డాల్ అవతారమెత్తింది. ఈ లో ఏకంగా బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. అప్పట్నుంచి మిత్రుడు, ప్రవరాఖ్యుడు, శంభో శివ శంభో, సాధ్యం, గోలీమార్, రగడ, రాజ్, రక్తచరిత్ర.. ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి ప్రశంసలు పొందింది.ఇక ఇప్పుడు పలు ల్లో కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ భామ. ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది. ఆహాలో టెలికాస్ట్ కానున్న భామాకలాపం సిరీస్ తో ప్రేక్షకులను అలరించనుంది ప్రియమణి. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.